RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ 15 ఏప్రిల్ 2026 బుధవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:266

## ఈ దేశానికి మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రెండు కళ్లలాంటి వారు



వార్తా 2 లో

# కొండంత పని చేస్తున్నాం

## గడప గడప కు చెప్పండి

అధికారంలేక విపక్షం విలవిల నిప్పతొక్కిన కోతుల్లా ప్రవర్తన

ఆర్థిక ఇబ్బందులున్న ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం

కాంగ్రెస్ కార్యకర్తల కృషితోనే ప్రజాపాలన సాధ్యం

ఉపముఖ్యమంత్రి బట్టీ విక్రమార్క ,మంత్రి పొంగులేటీ , పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ ఉద్ఘాటన









**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 14 ప్రజాబలం** గత పాలకులు గోరంత చేసి కొండంత చెప్పుకున్నారు కానీ మన ప్రభుత్వం కొండంత అభివృద్ధి చేస్తున్నా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వెనుకబడి ఉన్నాం కార్యకర్తలు నడుం బిగించి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని ప్రతి ఇంటికీ వివరించాలి అని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కాంగ్రెస్ పార్టీ పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు మంగళవారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన జిల్లా నగర కాంగ్రెస్ నూతన కార్యవర్గ బాధ్యతల స్వీకరణ మహోత్సవంలో ఆయన మాట్లాడారు

కార్యకర్తలే ఈ ప్రభుత్వానికి పునాది

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కొనసాగుతున్నది కార్యకర్తల ప్రభుత్వమని మంత్రులు పిసిసి అధ్యక్షుడు పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడాలనే తపనతో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని చెప్పారు. కార్యకర్తల కష్టం, పోరాట ఫలితంగానే నేడు మనం అధికారంలో ఉన్నామని, ఆ బాధ్యతను గుర్తెరిగి ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు.

ప్రతిపక్షాల మాయమాటలను తిప్పికొట్టాలి

పదేళ్లపాటు రాష్ట్రాన్ని ఏలిన వారు అధికారం కోల్పోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని మంత్రి విమర్శించారు. అధికారం పోయిందన్న కసితో నిప్పు తొక్కిన కోతుల్లా ఎగురుతున్నారని, వారి మాయ మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఎద్దేవా చేశారు. మనం చేసిన అభివృద్ధిని, అందిస్తున్న సంక్షేమాన్ని గడప గడపకూ వివరించగలిగితే కాంగ్రెస్ విజయ పరంపరను ఎవరూ అడ్డుకోలేరని ధీమా వ్యక్తం చేశారు.

వేడుకగా ప్రమాణ స్వీకారం

పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా, నగర కాంగ్రెస్ నూతన కార్యవర్గ సభ్యులు ఉత్సాహంగా బాధ్యతలు చేపట్టారు. డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, ఎంపీ రామసహాయం రఘురామ్ రెడ్డి, ఎమ్మెల్యేలు రామదాస్ నాయక్, మట్టా రాగమయి దయానంద్, కార్పొరేషన్ చైర్మన్లు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### బాబాసాహెబ్ ఆశయ సాధనే లక్ష్యం కావాలి

## మంత్రి పొంగులేటి



**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా కల్లూరు భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కల్లూరు మండల కేంద్రంలోని మెయిన్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారానే నేడు అణగారిన వర్గాలకు న్యాయం జరుగుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, రాజకీయ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు

### ఆర్టీసీ సమ్మె పై నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి: మంత్రి పొన్నం ప్రభాకర్

వార్తా 2 లో

# వంజరి సంఘానికి వెంటనే ఎన్నికలు జరపాలి



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైద్రాబాద్ ఏప్రిల్ 14 పదవీకాలం ముగిసి ఏడాది గడుస్తున్న ఇంకా ఎన్నికలు జరపకుండా కోట్ల రూపాయల సంఘం నిధులు ఇష్టరీతిన వెచ్చించడం పట్ల తెలంగాణ వంజరి సంఘం ముఖ్యుల సమావేశం ఆక్షేపణ వ్యక్తం చేసింది.

ఈరోజు తార్నాకలోని తెలంగాణ వంజరి సంఘం కార్యాలయంలో తెలంగాణ వంజరి సంఘం ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులుతెలంగాణ వంజరి సంఘం లో జరుగుతున్న పరిణామాలు కులానికి సంఘానికి శ్రేయస్కరం గా లేవని సంఘానికి నూతన బైలా ప్రకారంవెంటనే ఎన్నికలు నిర్వహించాలని, ఉప్పల్ బాగా ఎత్తులో నిర్మిస్తున్న ట్రస్ట్ ట్రస్టును సంఘానికి అనుసంధానం చేయాలని ట్రస్ట్ ను విస్తరించాలని వెంటనే ఎన్నికల కమిటీని ప్రకటించాలని డిమాండ్ చేసింది.

కులస్తులు ఎన్నోసార్లు సమావేశాలు నిర్వహించి సంఘాన్ని పద్ధతి ప్రకారం నడపాలని సూచిస్తే అధికారం బలంతో ఇష్టం ఉన్నట్లు నిధులు వెచ్చిస్తూ సంఘాన్ని తాకట్టుపెట్టి అప్పులు తెచ్చి మరి ఉప్పల్ బాగాయత్తు భవనం నిర్మించడం పట్ల సమావేశం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.

ఆదివారం 19వ తారీఖు నాడు వరకు ఈ విషయంలో స్పష్టత ఇవ్వకుంటే రాష్ట్రంలో ఉన్న కులస్తులందరినీ ఏకతాటిపైకి తెచ్చి తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వంజరి సంఘం మాజీ అధ్యక్షులు కాలేరు విశ్వనాథం, కొండే బిక్షపతి, , భానుక ఆంజనేయులు సాల్వేరు కృష్ణ, ఎదుగని హరినాథ్ గోపాల్ రమేష్, దాత్రిక ధర్మరాజు, ముజకరి రవీందర్, లవంగు ఆంజనేయులు దాత్రిక కాశీనాథ్ నవాత్ రాజేందర్ పిట్టల అంజయ్య బిల్లంకి నరసింహారావు కాలేరు యుగంధర్ అనంతుల అనిల్ విటల్ రవి, విటల్ నారాయణ దేనిక అనిల్ మహదేవ్ ముండే కేంద్రీ మురళీకృష్ణ కాలేరు సాయి బాబా ఎదగని వెంకటేష్ మల్లా కు ఆనంద్ మైసరి రాధాకృష్ణ పోతనకు సతీష్, రత్నం కోటాజి కొండేరి నగేష్ విటల్ శ్రీనివాసరావు ముజకరి దినేష్ కానుకంటి శివప్రసాద్ వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

# అంబేద్కర్ విగ్రహాన్ని బందీ చేశారు: కాంగ్రెస్ పై విరుచుకుపడిన కేటీఆర్



బీఆర్ఎస్ హెచ్చరికతోనే సర్కార్ కళ్లు తెరిచింది

అంబేద్కర్ విగ్రహం సాక్షిగా కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టిన కేటీఆర్

అంబేద్కర్ అంటే మాటల్లో కాదు.. చేతల్లో ఉండాలి

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ నుండి భారీ కాన్వాయ్‌తో బయలుదేరిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు ముఖ్య నేతలు హుస్సేన్ సాగర్ తీరాన ఉన్న 125 అడుగుల భారీ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి వారు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ పార్టీ శ్రేణులు నినాదాలు చేశాయి.నివాళులర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడిన కేటీఆర్, ప్రపంచంలోనే అతిపెద్దదైన ఈ అంబేద్కర్ విగ్రహాన్ని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. “బోధించు, సమీకరించు, పోరాడు” అనే అంబేద్కర్ సిద్ధాంతమే పునాదిగా తాము తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని ఆయన పేర్కొన్నారు. కేవలం మాటల్లోనే కాకుండా, చేతల్లో గౌరవం చూపించాలనే ఉద్దేశంతో దళిత బిడ్డల కోసం 1000 గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేశామని, అలాగే రాష్ట్ర సచివాలయానికి బాబాసాహెబ్ పేరు పెట్టి గౌరవించుకున్నామని వివరించారు.ఇదే క్రమంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. 2024 నుండి ఈ విగ్రహాన్ని బందీగా మార్చారని, తాము 14 రోజుల క్రితం హెచ్చరించిన తర్వాతే ప్రభుత్వం ఇప్పుడు అధికారికంగా వేడుకలు నిర్వహిస్తోందని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దళిత కుటుంబాలకు రూ. 10 లక్షలు ఇచ్చి ఆదుకుంటే, కాంగ్రెస్ మాత్రం రూ. 12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి కనీసం 12 పైసలు కూడా విదిల్చలేదని విమర్శించారు. చేవెళ్ళ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌తో పాటు బీసీ, రైతు డిక్లరేషన్లను అమలు చేసే వరకు అంబేద్కర్ స్ఫూర్తితో తమ పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు.నివాళుల కార్యక్రమం అనంతరం కేటీఆర్ మరియు ఇతర ప్రజాప్రతినిధులు విగ్రహం కింది భాగంలో ఉన్న భవనంలోని మ్యూజియంను సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన అంబేద్కర్ జీవిత విశేషాలను మరియు చారిత్రక ఘట్టాలను వారు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో పార్టీకి చెందిన ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజాబలం

15 ఏప్రిల్ 2026 బుధవారం

# నెక్స్ట్ ఏంటీ...

ఇస్లామాబాద్‌లో జరిగిన అమెరికా?ఇరాన్ చర్చలు ఏ ఒప్పందం లేకుండానే ముగియడంతో, రెండు దేశాల మధ్య దీర్ఘకాలిక శాంతి సాధ్యమా అనే ప్రశ్నలు మళ్లీ ఉత్పన్నమవుతున్నాయి.ఇరాన్, అమెరికా మధ్య చర్చలు విఫలం కావడంతో.. పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు తలెత్తే అవకాశం ఉంది. అమెరికా, ఇజ్రాయెల్ దళాలు మరోసారి ఇరాన్‌లోని అణు మౌలిక సదుపాయాలపై దాడులకు తెగబడే ప్రమాదం ఉంది. అదే జరిగితే యుద్ధం మరింత తీవ్రతరం అవుతుంది. హార్ముజ్ జలసంధి ద్వారా నౌకల రాకపోకలు తిరిగి ప్రారంభం కాకపోతే.. చమురు రవాణా నిలిచిపోయి ఇంధనం ధరలు భారీగా పెరిగి, ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడనుంది. యుద్ధం పూర్తి స్థాయికి చేరడం, ఆర్థిక ఆంక్షల కారణంగా ఇరాన్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలే ప్రమాదం ఉంది.ఇస్లామాబాద్ చర్చలు విఫలం కావడంతో.. పశ్చిమాసియాలో యుద్ధం తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉంది. అయితే చర్చల్లో మధ్యవర్తి పాత్ర పోషిస్తున్న పాకిస్థాన్.. పూర్తి స్థాయి యుద్ధం జరగకుండా తన వంతు ప్రయత్నాలు చేయొచ్చు. వాస్తవానికి చర్చలకు మధ్యవర్తిత్వం వహిస్తోంది ఇస్లామాబాద్ అయినప్పటికీ.. తెర వెనుక చక్రం తిప్పుతోంది చైనానే అని విశ్లేషకులు చెబుతున్నారు. ఇరాన్ యుద్ధం వల్ల చైనాకు కొన్ని లాభాలు ఉన్నప్పటికీ.. దాడులు తీవ్రమైతే మాత్రం బీజింగ్‌కు ఆర్థికంగా భారీ నష్టాలు వచ్చే పరిస్థితి ఉంటుంది. దీంతో యుద్ధం తీవ్రతరం కాకుండా చూడటానికి చైనాతోపాటు రష్యా ప్రయత్నాలు చేసే అవకాశం ఉంది.అమెరికా, ఇరాన్ మధ్య మధ్యవర్తి పాత్రను పాకిస్థాన్ పోషించడంతో.. ఆ దేశ ప్రతిష్ఠ పెరిగిందని.. విశ్వగురువుగా చెప్పుకొనే మోదీ మాత్రం సైలెంట్ అయిపోయారని ప్రతిపక్షాలు ఎద్దేవా చేశాయి. భారత్ ఏకాకిగా మారితే.. పాకిస్థాన్ అందరి ప్రశంసలు పొందుతోందనే విమర్శలు వచ్చాయి. అయితే ట్రంప్ మొండి వైఖరి గురించి భారత్‌కు బాగా తెలుసు. అమెరికా అధ్యక్షుడి చేతిలో పాక్ పాలకులు కీలుబొమ్మగా మారిన వైనం కూడా అందరికీ తెలుసు. మరోవైపు తమ అగ్రనేతలను కోల్పోవడంతో ఇరాన్ ప్రతీకారంతో రగిలిపోతోంది. అణు కార్యక్రమం నుంచి పూర్తిగా వైదొలగడానికి ఇరాన్ ఏమాత్రం సుముఖంగా లేదు.అన్నింటికంటే ముఖ్యంగా 140 కోట్ల మందికిపైగా ఉన్న తమ ప్రజల ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత మోదీ సర్కారుపై ఉంది. ఇదే భారత ప్రభుత్వం తొలి ప్రాధాన్యం కూడా. అదే సమయంలో యుద్ధం వల్ల తలెత్తే నష్టాలు కూడా భారత్‌కు బాగా తెలుసు. అందుకే చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని అమెరికా, ఇరాన్‌లను పదే పదే కోరింది. కానీ తన ప్రయోజనాలు, ఇరు వర్గాల మొండి వైఖరి, తెర వెనుక చైనా పాత్రను దృష్టిలో ఉంచుకొని మధ్యవర్తిత్వం వహించడానికి భారత్ ముందుకు రాలేదు. అయితే ఇప్పుడు పరిస్థితి చేయి దాటిపోయే ప్రమాదం వస్తే మాత్రం భారత్ మరింత చొరవ తీసుకునే అవకాశం లేకపోలేదు.పాకిస్తాన్ ప్రభుత్వ అధికారులు చర్చలకు ముందు ఆశాజనక వ్యాఖ్యలు చేశారు.ఇతరుల కంటే భిన్నంగా తమపై రెండు పక్షాలకూ నమ్మకం ఉందని అన్నారు.అమెరికా ప్రతినిధి బృందం నాయకుడు, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా ఆశావహంగా ఉన్నప్పటికీ, ఆదివారం రాత్రి వరకు జరిగిన చర్చల అనంతరం, ఎటువంటి ఒప్పందం కుదరలేదని ప్రకటించారు.ఇస్లామాబాద్‌లో జరిగిన చర్చలు 1979 విప్లవం తర్వాత ఇరాన్?అమెరికా మధ్య జరిగిన అత్యున్నత స్థాయి చర్చలు"అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ ఎప్పుడూ కఠినమైన భాషను ఉపయోగించారు. ఇరాన్ ఓడిపోయిందని, ఇరాన్ లొంగిపోవాలని ట్రంప్ అన్నారు. వాన్స్ కూడా అదే తరహాలో "తెహ్రాన్ మా షరతులకు అంగీకరించాలి" అని అన్నారు. ఎందుకంటే సంఖ్యలను పరిశీలిస్తే, ఇరాన్ గణనీయంగా సైనికులను కోల్పోయింది. వారి అగ్రనేతలు పలువురు హత్యకు గురయ్యారు" అని లీస్ అన్నారు.అయితే ఇరాన్ అలాంటి హెచ్చరికలకు లొంగే అవకాశం చాలా తక్కువని, లొంగిపోయేందుకు సిద్ధపడి ఇస్లామాబాద్ చర్చలకు రాలేదని డూసెట్ చెబుతున్నారు.తాను ఈ యుద్ధంలో ఓడిపోయాననుకుని ఇస్లామాబాద్‌కు రాలేదు, నిజానికి తాను గెలుస్తున్నానని ఇరాన్ భావిస్తోంది. తనకు బలమైన స్థానం ఉందని నమ్ముతోంది. ఇంకా ప్రతిదాడులు చేస్తూనే ఉంది. హార్ముజ్ జలసంధిని కూడా వ్యూహాత్మకంగా ఉపయోగించగలిగింది" అని లీస్ వివరించారు.ఇస్లామాబాద్‌లో జరిగిన చర్చల నుంచి కొన్ని సానుకూల సంకేతాలు ఉన్నాయని బ్రిటన్ మాజీ ఇరాన్ రాయబారి నికోలస్ హాప్టన్ భావిస్తున్నారు."రెండు పక్షాలు ఈ చర్చలను నిర్మాణాత్మకంగా నిర్వహించినట్టుగా కనిపిస్తోంది. రోజులో చాలా సేపు చర్చించారు. ఆ చర్చల్లో సాంకేతిక వివరాలు, అలాగే సాధారణ అంశాలపై కూడా లోతైన చర్చలు జరిగాయి" అని ఆయన అన్నారు.ఇస్లామాబాద్‌లో "గరిష్ఠ డిమాండ్లు" పెట్టుకున్నప్పటికీ, వాటి మధ్య చాలా వ్యత్యాసం ఉన్నప్పటికీ, భవిష్యత్తులో మరిన్ని చర్చలు జరుగుతాయని రెండు పక్షాలు భావిస్తున్నట్టుగా ఆయన చెబుతున్నారు."చివరికి ఒప్పందం అంటూ కుదిరితే, అది 2015లో అప్పటి అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా కుదుర్చుకున్న ఒప్పందం కంటే కూడా మరింత సంక్లిష్టంగా, కొత్త అంశాలతో ఉండే అవకాశం ఉంది" అని ఆయన పేర్కొన్నారు.ఈ దఫా చర్చల్లో ఇరాన్ విశ్వాసాన్ని పొందడంలో అమెరికా విఫలమైందని విమర్శిస్తూ, ఇంకా మరిన్ని చర్చలకు అవకాశం ఉందని ఈ చర్చల్లో పాల్గొన్న ఇరాన్ ప్రతినిధి బృందం అధిపతి మొహమ్మద్ గాలిబాఫ్ ట్వీట్ చేసినట్టు నాజీ రాశారు.అలాగే ఇరాన్, అమెరికా ప్రతినిధుల మధ్య పాకిస్తాన్ ద్వారా పరోక్ష చర్చలు కొనసాగుతున్నాయని సమాచారం లభించింది.అయితే వీటిని అధికారికంగా అమెరికా లేదా ఇరాన్ ధ్రువీకరించలేదు.ప్రస్తుతం వాషింగ్టన్ నుంచి వెంటనే ఉద్రిక్తతలు పెరుగుతాయా అనే ప్రశ్నకు కొంతమంది నిపుణులు లేదు అని సమాధానమిస్తున్నారు. గ్లోబల్ ట్రేడ్‌పై ప్రభావం, నాయకత్వ నిలకడ, యురేనియం నిల్వలు వంటి అంశాల కారణంగా ఇరాన్ ఇంకా అమెరికాపై ప్రభావం చూపే బలమైన స్థితిలోనే ఉందని వారంటున్నారు.బంతి ఇప్పుడు అమెరికా కోర్టులో ఉంది" అని కూడా పేర్కొంది."కఠినమైన ఒత్తిడి ఇరానీయులను తాము తప్పనిసరిగా షరతులు అంగీకరించాల్సిన స్థితికి తీసుకురాలేకపోయిందనే వాదన వినిపిస్తోంది.చర్చలు విఫలమవడంతో ట్రంప్ నేవల్ బ్లాకేడ్‌కు ట్రంప్ సిద్ధమయ్యారు. ఇది జనవరిలో వెనెజ్వెలా మాజీ అధ్యక్షుడు నికొలాస్ మదురోను తొలగించే ముందు కనిపించిన పరిస్థితితో సమానమని అంటున్నాయి.దీనికి సూచనగా.. చర్చలు కొనసాగుతున్న సమయంలోనే హార్ముజ్ జలసంధిని తెరవడానికి సురక్షిత సముద్ర మార్గం ఏర్పాటు చేయడం గురించి అమెరికా సైనిక ఉన్నతాధికారి ఒకరు ప్రకటన విడుదల చేశారు.ఇది అమెరికా మళ్లీ ఇరాన్‌పై బాంబింగ్ మొదలుపెట్టడంతో జరుగుతుందా అన్నదానిపై స్పష్టత లేదు.మొదటిది, ఇలాంటి యుద్ధాన్ని తిరిగి మొదలుపెడితే అమెరికా ప్రజలకు నచ్చని పరిస్థితి ఏర్పడవచ్చు.దీర్ఘకాలిక యుద్ధం వల్ల దేశంలో పరిస్థితులు ఎలా ప్రభావితమవుతాయో ట్రంప్‌కు తెలుసు. ముఖ్యంగా నవంబర్‌లో ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో ధరలు ఇంకా పెరిగితే అది రాజకీయంగా సమస్య అవుతుంది.రెండవ విషయం ఏంటంటే ఈ విధానం పనిచేయదు. ఎందుకంటే ఇరాన్ ప్రతిదాడి చేస్తుందని డూసెట్ చెప్పారు.

# ఈ దేశానికి మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రెండు కళ్లలాంటి వారు

## మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం

## డా అంబేద్కర్ కు సీఎం రేవంత్ నివాళి



హైదరాబాద్ కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ప్రతిపాదించిన ప్రోరేటా ప్రకారం నియోజకవర్గాల పెంపు జరిగితే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోవడమే కాకుండా ఎస్సీ, ఎస్టీ, మహిళల సీట్ల సంఖ్య తగ్గి ఆ వర్గాలు నష్టపోతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. అంతిమ లక్ష్యం రాజ్యాధికారం సాధించడమే అన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలకు విఘాతం కలుగుతున్న సందర్భంలో దళితులు, మేధావులు ఈ విషయంపై ఆలోచనలు చేయాలని పిలుపునిచ్చారు.

భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి , మంత్రులు ప్రజాప్రతినిధులతో కలిసి ట్యాంక్బండ్ వద్ద ఆ మహనీయుడి విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించారు. "పురుషులతో సమానంగా మహిళలకు ఓటు హక్కు కల్పించి సమాజంలో సమాన విలువ, గౌరవం కల్పించిన నాయకుడు అంబేద్కర్ . మహిళా రిజర్వేషన్లతో నియోజకవర్గాల పెంపును ముడిపెట్టి కలగాపులగం చేయాలని ప్రయత్నిస్తున్నారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం జరుగుతోంది. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పెంపు అని మొదట ప్రస్తావించారు. అభివృద్ధి చెందిన దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని అభ్యంతరం వ్యక్తం చేస్తే దామాషా ప్రకారం 50 శాతం పెంచుతామని చెబుతున్నారు. ఆ ప్రాతిపదిక ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య అంతరాలను పెంచుతుంది. దక్షిణాదిలో సీట్లు తగ్గడమే కాకుండా ఎస్సీ, ఎస్టీ, మహిళలకు రిజర్వుడు సీట్లు తగ్గుతాయి. ఏ లెక్కన దక్షిణాది కోటాను తగ్గిస్తారు" అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

"మహిళా రిజర్వేషన్ల పెంపుపై మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. చెప్పిన మాటపై నిలబడే ప్రభుత్వం మాది. చెప్పిన మాట ప్రకారం ఎస్సీ ఉపకులాల వర్గీకరణ చేసి చూపించిన రాష్ట్రం దేశంలో తెలంగాణ ఒక్కటే. కులగణన చేస్తామని చెప్పాం. చేసి చూపించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. మంచి పనికి తెలంగాణ ప్రభుత్వం ముందుంటుంది. రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పిన మాటలు ఆచరణలోకి రావాలంటే మన సీట్లను సాధించుకోవాలి. అప్పుడే మన హక్కుల కోసం మాట్లాడగలం. మేధావులు ఆలోచన చేయాలి" అని కోరారు. దళితులు, గిరిజనులు, మైనారిటీలు, మహిళలకు సమాన అవకాశాలు కల్పించవచ్చని మార్గదర్శకం చేసిన మహానాయకుడు అంబేద్కర్రు. విద్య ఒక్కటే అన్ని సమస్యల నుంచి మనల్ని విముక్తి చేస్తుందని, జీవితాల్లో వెలుగులు నింపుతుందని, సమాజంలో సరైన గౌరవం దక్కుతుందని బలంగా విశ్వసించారు. అంబేద్కర్ ఆలోచనే ప్రజాపాలన విధానం. రక్తం చిందించకుండా శాంతితో యుద్ధాన్ని గెలవొచ్చని మహాత్మగాంధీ ప్రపంచ దేశాలకు చాటిచెబితే, ఆ దేశాన్ని ప్రపంచ దేశాలకు ఆదర్శంగా పరిపాలించవచ్చని నిరూపించిన వారు డాక్టర్ బీఆర్ అంబేద్కర్. ఈ దేశానికి మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రెండు కళ్లలాంటి వారు. భారత రాజ్యాంగంలో అంబేద్కర్ జోడించిన ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైంది. తెలంగాణ ఉద్యమంలో దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలే ముందు భాగంలో నిలిచి పోరాటం చేశారు. ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసేలా చేసిన గద్దరన్న, మారుమూల పల్లెల్లో జయ జయహే తెలంగాణను మారుమోగించిన అందెశ్రీ ను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్మరించుకున్నారు.

దళిత, గిరిజన సామాజిక వర్గానికి మంత్రిపదవులు, ఇతర పదవులు, అధికారులకు ప్రాధాన్యత విషయాల్లో గత ప్రభుత్వాలకు, ప్రజాప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యతను పోల్చుకోవాలని చెప్పారు. ప్రజా ప్రభుత్వంలోనే అత్యధిక ప్రాధాన్యత దక్కిందని అనేక ఉదాహరణలు చెప్పారు.

కులాల మధ్యన విభజన జరుగుతుందని, సమాజంలో మరింతగా అంతరాలు పెరుగుతున్నాయని ఆలోచన చేసి ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపట్టామన్నారు. దేశానికి భవిష్యత్తును అందించే దళిత, గిరిజన, మైనారిటీ వర్గాల పేదలకు నాణ్యమైన విద్య అందడం లేదని, నాణ్యమైన విద్యను అందించడానికి అంబేద్కర్ గారి ఆలోచనలకు అనుగుణంగా ప్రభుత్వం అన్ని రకాల ప్రయత్నాలు చేస్తోందన్నారు.

"రాష్ట్రంలో ఇచ్చిన 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లలో అత్యధికంగా దళితులకు ఇచ్చాం. 67 వేల ప్రభుత్వ ఉద్యోగాలు నియమిస్తే అందులో 87 శాతం ఎస్సీ, ఎస్టీ మైనారిటీలకు ఉద్యోగాలొచ్చాయి. సివిల్ సర్వీసెస్ లో ప్రోత్సహించాలని రాజీవ్ గాంధీ అభయహస్తం కింద ఆర్థిక సహాయం అందిస్తున్నాం. ఒకవైపు అప్పులు, తప్పులను సవరిస్తూనే రాష్ట్రంలో పరిపాలనను చక్కబెడుతూ ముందుకు వెళ్లే ప్రయత్నం చేస్తున్నాం. అన్ని వర్గాలకు సంక్షేమం, అభివృద్ధి అందించాలన్న మంచి లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతోంది. ఈ ప్రభుత్వం మనది. ప్రజల కోసం అందిస్తున్న ప్రజాపాలనను కాపాడుకోవలసిన బాధ్యత అందరిపై ఉంది" అని ముఖ్యమంత్రి కోరారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, ధనసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సమ్మె పై నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి: మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్ ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందిఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాల అంశాలు ప్రభుత్వ పరిధిలో ఉన్నాయి.ఆర్టీసీ విలీనానికి సంబంధించి కమిటీ పని చేస్తుందిఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు చెప్పుకోవడానికి మా తలుపులు తెరిచే ఉన్నాయి. ఎవరైనా వచ్చి తమ సమస్యలు చెప్పుకోవచ్చు మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ కార్మికులు సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలనీ ఉద్యోగుల సమస్యలను సామరస్యపూర్వకంగా చర్చల ద్వారా పరిష్కరించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం మరియు కార్మిక సంఘాలకు సంబంధించిన అంశాలు ప్రభుత్వ పరిధిలో ఉన్నాయని, ఈ రెండు అంశాలు తప్ప మిగతా ఉద్యోగుల సమస్యలపై చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఉద్యోగుల సమస్యలు వినేందుకు ఎల్లవేళలా తమ తలుపులు తెరిచి ఉంటాయని మంత్రి స్పష్టం చేశారు.ఇటీవలే ఆర్టీసీ ఉద్యోగులకు 2.1 శాతం డీఏ అమలులోకి తీసుకువచ్చామని, ప్రస్తుతం ఎలాంటి డీఏ బకాయిలు లేవని తెలిపారు.ఆర్టీసీ ఉద్యోగులకు పీఆర్సీ అంశం కూడా ఆలోచిస్తున్నామని పేర్కొన్నారు. ఉద్యోగుల సంక్షేమం పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రకటించారు.ఆర్టీసీ ఉద్యోగుల విలీనంపై గత ప్రభుత్వం 9 సెప్టెంబర్ 2023న కమిటీ ఏర్పాటు చేసిందని ఎన్నికల షెడ్యుల్ కు 10 రోజులకు ముందు హడావిడిగా విలీనం అంశాన్ని ముందుకు తీసుకువచ్చారని గుర్తుచేశారు.గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి చైర్మన్‌గా,కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శి, జీఏడి సెక్రటరీ, రోడ్డు రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి మరియు ఆర్టీసీ ఎండీ సభ్యులుగా ఉన్నారని తెలిపారు.కమిటీ ఏర్పాటు అయిన 10 రోజుల్లోనే అక్టోబర్ 10, 2023న ఎన్నికల షెడ్యూల్ విడుదలై, నవంబర్ 30న ఎన్నికలు జరిగి, డిసెంబర్ 3న ఫలితాలు వచ్చాయని చెప్పారు. డిసెంబర్ 7, 2023న ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడినప్పటికీ ప్రభుత్వం పూర్తి స్థాయిలో కుదురకముందే మార్చ్ 16, 2024న లోకసభ ఎన్నికల షెడ్యూల్ రావడంతో జూన్ 6 వరకు సుదీర్ఘంగా ఎన్నికల కోడ్ అమలులో ఉందని వివరించారు. తమ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహిళలకు మహా లక్ష్మీ పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించి, ఆర్టీసీ సేవలను బలోపేతం చేసినట్లు మంత్రి తెలిపారు. ఒకప్పుడు ఉనికికే ప్రశ్నార్థకంగా ఉన్న ఆర్టీసీ, ప్రస్తుతం 90కి పైగా డిపోలు లాభాల్లో నడుస్తున్నాయని వెల్లడించారు.ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణికుల సౌలభ్యం ఈ మూడు అంశాలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఉద్యోగుల ప్రభుత్వ విలీనంపై సంస్థ మరియు ఉద్యోగుల అంశాలు ప్రభుత్వ ఆర్థిక పరిస్థితులపై కమిటీ సమగ్ర అధ్యయనం అవసరమని చెప్పారు.ప్రస్తుతం ఆర్టీసీ క్రమంగా కోలుకుంటున్న సమయంలో సమ్మె నిర్ణయం సరైంది కాదని, ఇది సంస్థకు మరియు ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తుందని విజ్ఞప్తి చేశారు.ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మీ పథకం ద్వారా ఆర్టీసీకి అనేక సంస్కరణలు తీసుకొచ్చినట్లు మంత్రి తెలిపారు. గతంలో రూ.1205 కోట్లుగా ఉన్న పీఎఫ్ బకాయిలను రూ.600 కోట్లకు తగ్గించామని, రూ.690 కోట్లుగా ఉన్న సిసిఎస్ బకాయిలను రూ.300 కోట్లకు తగ్గించామని చెప్పారు.ఇప్పటి వరకు 2978 కొత్త బస్సులను ప్రవేశపెట్టడంతో పాటు, 1134 మందికి కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. కొత్త ఉద్యోగ నియామకాలకు సంబంధించిన పరీక్షలు పూర్తయ్యాయని, త్వరలోనే వారు విధుల్లోకి రానున్నారని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

# భారత రాజ్యాంగ నిర్మాణంఅంబేత్కర్ చేసిన కృషి ఆమోగం

## మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్





**యాదాద్రి భువనగిరిప్రజాబలం ప్రతినిధి** యాదాద్రి భువనగిరి ఏప్రిల్ 14 యాదాద్రి భువనగిరి జిల్లా – – భువనగిరి పట్టణం లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా భువనగిరి పట్టణ కేంద్రంలో రోజు పొడవునా నిర్వహించిన వివిధ కార్యక్రమాలలో మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పాల్గొన్నారు.ఉదయం కార్యక్రమాల భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన పాదయాత్రలో పాల్గొని, అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లో విస్తరింపజేశారు.తరువాత అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథిగా హాజరై డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ , అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో ఆయన చేసిన విశేష కృషి, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంకితభావంతో చేసిన సేవలు దేశానికి మార్గదర్శకంగా నిలిచాయని తెలిపారు."జుఎబఖ్షేవ, ఙాస్త్రఙ్ఖ్వ, ఞాతీస్త్రుఅఱఓవ" అనే అంబేద్కర్ సిద్ధాంతం ప్రతి ఒక్కరూ ఆచరించాల్సినదని, సమానత్వ సమాజ నిర్మాణం కోసం ఆయన చూపిన దారిలో నడవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరం, సామాజిక సేవా కార్యక్రమాలలో కూడా పాల్గొని నిర్వాహకులను అభినందించారు.

ఈ కార్యక్రమాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ సమాజంలో సమానత్వం, న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక విప్లవకారుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్..సత్యం శ్రీరంగం

## అంబేద్కర్ చూపిన దారిలో నడిస్తేనే సమాజంలో నిజమైన సమానత్వం సాధ్యం...



**కూకట్పల్లి (ప్రజాబలం ) ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం ఏ, బి బ్లాక్ పరిధిలోని మూసాపేట్ లోని అంబేద్కర్ నగర్ గూడ్స్ షెడ్ రోడ్, జనతానగర్ వడ్డెర బస్తి, అల్లాపూర్ లోని సఫ్దర్ నగర్, కేపిహెచ్బి కాలనీ టెంపుల్ బస్టాప్, దయారుగూడా, వై జంక్షన్, బాలానగర్ రాజు కాలనీ, ఫిరోజ్ గూడా, బోయిన్ పల్లి చౌరస్తా, హస్మత్ పేట లలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన మాజీ కేంద్ర మంత్రి వర్యులు సర్వే సత్యనారాయణ , నియోజకవర్గ ఇంఛార్జి బండి రమేష్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, సీనియర్ నాయకులు బొల్లు కిషన్, టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి, మేడ్చెల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు గోపిశెట్టి రాఘవేందర్. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ వంటి గొప్ప విలువలను అందించిన మహనీయుడని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని, ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. రాష్టంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనా కొనసాగిస్తుందని అన్నారు. యువత విద్య, చైతన్యం, ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్ష్యులు తూము వేణు, సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, డివిజన్ ల అధ్యక్ష్యులు మేకల రమేష్, మధు గౌడ్, మల్లికార్జున్ యాదవ్, కృష్ణ రాజ్ పుత్, తమ్మినేని ప్రవీణ్, సతీష్ గౌడ్, యుగేందర్ రెడ్డి, తూము సంతోష్ పటేల్, ఆకుల నరేందర్, నరసింహా యాదవ్, చున్ను పాషా, లక్ష్మణ్ గౌడ్, రేణుక, భారతమ్మ, షహెన్షా, ఎడ్ల ప్రభాకర్, నర్సింగ్ రావు, కుసుమ భోగరాజు, గోవింద్ గౌడ్, శేఖర్ గజానంద్, జిల్లా శివ, జ్యోతి, రాము గౌడ్, రమేష్, మాట్టే ప్రసన్న కుమార్, ఇమ్రాన్, సుధాకర్ రెడ్డి, రేష్మ, హనుమంత్ రావు, కర్క నిఖిల్, రాజశేఖర్ రెడ్డి, షాహిద్, అహ్మద్, ఇమ్ము, మేకల మైఖల్, రాజేష్ గౌడ్, శ్రీధర్ చారి, జిబిన్, దళిత సంఘం సోదరులు, అంబేద్కర్ యువజన సంఘము సభ్యులు, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు.

## రెండు బైక్‌లు ఢీకొన్న ఘటనలో ఒకరు దుర్మరణం



**కూకట్పల్లి (ప్రజాబలం ) ఏప్రిల్ 14:**బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అతివేగం ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకోగా మరొకరిని ఆస్పత్రి పాలు చేసింది. హెల్మెట్ ధరించకపోవడమే ఈ ప్రాణనష్టానికి ప్రధాన కారణమని తెలుస్తోంది.

ఐడిపిఎల్–జగద్గిరిగుట్ట రోడ్డుపై ఈ విషాదం చోటుచేసుకుంది. దేవమ్మ బస్తీకి చెందిన ముద్దుల ప్రశాంత్ (28) అనే యువకుడు ఇంటీరియర్ డిజైనర్‌గా పనిచేస్తున్నాడు. తన స్నేహితుడు మునిగాల తారక్ (23)తో కలిసి బైక్‌పై జగద్గిరిగుట్ట వైపు వెళ్తుండగా బి.జె.ఆర్ నగర్‌లోని నిజాం హోటల్ సమీపంలో ఎదురుగా అతివేగంగా వచ్చిన మరో వాహనం వీరిని బలంగా ఢీకొట్టింది.

ప్రమాద తీవ్రత ప్రభావంతో బైక్ వెనుక కూర్చున్న ప్రశాంత్ గాలిలోకి ఎగిరి రోడ్డుపై పడ్డాడు. తలకు తీవ్రమైన గాయం కావడంతో రక్తస్రావం ఎక్కువగా జరిగింది. బైక్ నడుపుతున్న తారక్‌కు కూడా తల, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి.

స్థానికులు వెంటనే స్పందించి బాధితులను బి.బి.ఆర్ ఆస్పత్రికి తరలించారు. అయితే ప్రశాంత్ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ప్రమాద సమయంలో ఇద్దరూ హెల్మెట్ ధరించలేదని, ఒకవేళ హెల్మెట్ ఉండి ఉంటే ప్రశాంత్ ప్రాణాలు దక్కేవని పోలీసులు భావిస్తున్నారు.

మృతుడి సోదరి నందిని ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎదురుగా వచ్చిన వాహనదారుడు రాజేష్ బాబు నిర్లక్ష్యంపై దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. బాలానగర్ సీఐ నరసింహరాజు ఇలా హెచ్చరించారు.బైక్ నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. చిన్న జాగ్రత్త మీ ప్రాణాలను కాపాడుతుంది. అతివేగంతో ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు.

## మర్పల్లి బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సంబరాలు



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం మర్పల్లి లో బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదిన సందర్భంగా పెద్దలు సుభాష్ యాదవ్, గ్రామ సర్పంచ్ మదుగు రామేశ్వర్, సబ్ ఇన్స్పెక్టర్ రవు ఫ్, ఏఎస్ఐ భూపతిరెడ్డి, మహమ్మద్ గౌసో ద్దీన్,అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ శివ, మరియు పెద్దలు నాయకులు యువకులు ప్రజలు పెద్ద ఎత్తున బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదిన సంబరాల్లో పాల్గొన్నట్టు అంబేద్కర్ యూత్ టీమ్ మెంబర్స్ ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు ఈనాడు యువత కూడా అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని విద్య వైద్య ఆరోగ్య పరంగా అభివృద్ధి చెందాలి అంటే యువత మంచి జ్ఞానవంతులుగా పై చదువులు చదివి ఉద్యోగాలు రాణిం చాలని సిరి సంపదలు కాదు గాని మంచి జ్ఞానవంతులుగా యువత ఉండాలి మన ఇండ్లలో బైబిలు, ఖురాన్, భగవద్గీత, ఉన్నట్లే ప్రతి ఇంట్లో బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అనే గ్రంథం ఉండాలి ఆ గ్రంధాన్ని ప్రతి యువకుడు చదివి మంచి జ్ఞానాన్ని పెంపొందించుకొ వాలని మర్పల్లి గ్రామ సర్పంచ్ మదుగు రామేశ్వర్ తెలిపారు

## బాబాసాహెబ్ అంబేద్కర్ 135,వ జయంతి ఉత్సవాలు



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** టేక్మాల్ మేజర్ గ్రామపంచాయతీలో, డాక్టర్, బాబాసాహెబ్ అంబేద్కర్, 135 వ జయంతిని, పురస్కరించుకొని, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి కొబ్బరికాయలు కొట్టి, టేక్మాల్, సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు, ఈ కార్యక్రమంలో, టేక్మాల్ మండల పార్టీ అధ్యక్షుడు, నిమ్మ రమేష్, టేక్మాల్ ఉపసర్పంచ్ మేకలకాడి శంకరయ్య, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు షేక్ మజార్, మాజీ సర్పంచ్ ఆకులపల్లి పాపయ్య, టేక్మాల్ టౌన్ ప్రెసిడెంట్, బత్తుల కిషోర్, కాంతం, వీరంతా కలిసి అంబేద్కర్ 135,వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాలకు, బాసటగా నిలిచి, అన్ని వర్గాలకు న్యాయం చేకూరాలన్నదే, ఆయన ఆకాంక్షా పలువురు కొనియాడారు.

## ఇరిగిపల్లి లో అంబేద్కర్ 135వ జయంతి సంబరాలు





**సంగారెడ్డి నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** ఇరిగి పల్లి గ్రామంలో అంబేద్కర్ 135వ జయంతి సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగిందని మచ్చేందర్ తెలిపారు బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచ జ్ఞాని వెలిగే సూర్యుడు ప్రపంచ దేశాల్లో మంచి నైపుణ్యం గల జ్ఞానవంతుడు మన రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ అని మ చ్చేందర్ తెలిపారు బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి పండుగ వేడుకలుపెద్దలు నాయకులు యువకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జన్మదిన సంబరాలు జరుపుకున్నట్టు మచ్చేందర్ తెలిపారు

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

### జిల్లాలో అంబేద్కర్ జయంతి వేడుకలు
### ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్, ఎస్పీ హాజరు










**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ 14(ప్రజాబలం ప్రతినిధి)**అంబేద్కర్ ఆశయ సాధన ప్రతి ఒక్కరూ పాటు పడాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వద్ద బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.

"ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "అరైవ్– అలైవ్" లో భాగంగా రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేశారు. రవాణా శాఖ రూపొందించిన పోస్టర్లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ అతిథులు ఆవిష్కరించారు. కులాంతర వివాహం చేసుకున్న 8 మంది జంటలకు రూ.2 లక్షల 50 వేల ప్రోత్సాహక బాండ్లను అందజేశారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. మహనీయుల ఆలోచన విధానంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. బిఆర్ అంబేద్కర్ దేశానికి స్వాతంత్ర్యశీ వచ్చాక భారత దేశానికి గొప్ప రాజ్యాంగానికి అందించారని గుర్తు చేశారు. వివిధ కులాల, మతాల ప్రాంతాల సమూహాల ఆలోచన కు అనుగుణంగా రాజ్యాంగాన్ని రచించారని కొనియాడారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరు వచ్చి వారి సమస్యలు తమ, అధికారుల దృష్టికి తీసుకువస్తున్నారని తెలిపారు. నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని, దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని విప్ అన్నారు. సొంతింటి నిర్మాణం కోసం రూ. 5 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేస్తున్నామని తెలిపారు. నేతన్నలకు అండగా ప్రజా ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. సుమారు రూ. 1000 కోట్లతో రాజన్న సిరిసిల్ల జిల్లా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఇచ్చిన సూచనలు సలహాలు పాటిస్తున్నామని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహా నిర్మాణం చేసుకుందామని చెప్పారు. వేములవాడలో 26 లక్షలతో అంబేద్కర్ చౌరస్తా ను ఆధునీకరించడం జరిగిందని గుర్తు చేశారు.

అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగాల రచన లి

బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ నిర్మాణాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఆఫ్రికా, దక్షిణ అమెరికా దేశాలు వారి దేశాల రాజ్యాంగాన్ని రచించాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కొనియాడారు. గత నెలలో ఐడీఓసీ లో జగ్జీవన్ రామ్, అంబేద్కర్ జయంతి వేడుకల సన్నాహక సమావేశం నిర్వహించామని, అన్ని శాఖల జిల్లా అధికారులు జయంతి వేడుకలకు హాజరయ్యారని తెలిపారు. అంబేద్కర్ విశ్వ నాయకుడని పేర్కొన్నారు. ఎస్సీ, ఇతర రెసిడెన్షియల్ విద్యాలయాల్లో మధ్యాహ్న భోజనం తనిఖీ, హాస్టళ్ల పర్యవేక్షణకు మండల, జిల్లా స్థాయి అధికారులను నియమించామని, వారు విద్యార్థులతో కలిసి భోజనం చేసి.. ఏర్పాట్లు పరిశీలిస్తున్నారని వివరించారు. ఎస్సీ హాస్టల్లోని విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఇటీవల నిర్వహించామని, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వివిధ రకాల వాహనాలు అందుబాటులో ఉన్నాయని పూర్తి వివరాలకు ఈడీ ఎస్సీ కార్పొరేషన్ అధికారుల్ని సంప్రదించాలని సూచించారు. జయంతి వేడుకల సందర్భంగా పలువురు సభ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

పోలీస్ శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తాం లి

అందరికీ పోలీస్ శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తామని ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు. బీ ఆర్ అంబేద్కర్ ఆశయం మేరకు పిల్లలకు మంచి విద్యను అందించాలని, ఐక్యత ఇతర అంశాలను బోధించాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక "అరైవ్– అలైవ్"లో భాగంగా జనవరి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అలాగే జిల్లాలో రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. వాకథన్ కార్యక్రమం ద్వారా డ్రైవర్లకు కంటి పరీక్షలు ఇతర కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. ఈ వారంలో పోలీస్ శాఖ తరఫున వివిధ కార్యక్రమాలు చేస్తామని వివరించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్ వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని తెలిపారు. మైనర్లు వాహనాలు నడపవద్దని ఒకవేళ నడిపి పట్టుబడితే వారి తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్లు స్వరూపారెడ్డి, రాజు, ఆర్డీఓ వెంకటేశ్వర్లు, డీఎస్పీ నాగేంద్రచారి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఏఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

## సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఏప్రిల్14:** అంబేద్కర్ జయంతి వేడుకలు నాచారం లో ఘనంగా నిర్వహించారు. నాచారం అంబేద్కర్ విగ్రహం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలోఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. పరమేశ్వర్ రెడ్డి, మాజీ సైనికుడు సంతోష్ రెడ్డిలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానం ప్రపంచానికి ఆదర్శం అని తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేపట్టిన సంతోష్ రెడ్డిని ఆయన అభినందించారు.సంతోష్ రెడ్డి మాట్లాడుతూ మహనీయులైన అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ లు బ్రిటిష్ భారతీయ సైన్యానికి చెందినవారని, పూలే కుమారుడు కూడా ఆర్మీ కి చెందిన వ్యక్తి అని తాను కూడా ఆర్మీ లో పనిచేసి వచ్చినవాడినని తాము సైనిక కుటుంబం అని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు మహనీయుల జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాచారం అంబేద్కర్ విగ్రహం కమిటీ సభ్యులు, వివిధ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి: ఉప్పల్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ /హబ్సిగూడ, ఏప్రిల్ 14** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను హబ్సిగూడ మరియు వెంకట్ రెడ్డి నగర్ డివిజన్లలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన రచించిన రాజ్యాంగం వల్లనే నేడు దేశంలో అందరికీ సమాన హక్కులు లభిస్తున్నాయని, ప్రతి ఒక్కరూ బాబాసాహెబ్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అనంతరం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుడు కరిపే శంకర్ వంజరి మాట్లాడుతూ, సమాజంలో నెలకొన్న అసమానతలను తొలగించి, వెనుకబడిన వర్గాలకు ఆత్మగౌరవాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. బాబాసాహెబ్ ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈ వేడుకల్లో జిల్లా ప్రధాన కార్యదర్శి జలీల్ పాషా, ప్రముఖ నాయకులు శ్రీనివాస్ చారి, బాలయ్య, జాంగిర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు. నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి జై భీమ్ నినాదాలతో పరిసరాలను హోరెత్తించారు.



# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




ఉప్పల్ నియోజకవర్గంలోని జమ్మిగడ్డ పోచమ్మ గుడి సమీపంలో బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని బీజేపీ దళిత మోర్చా నాయకుడు వంశీ ఆధ్వర్యంలో సమగ్రంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి తాడూరి శ్రీనివాస్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా తాడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ, అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం దేశ ప్రజలకు సమాన హక్కులు కల్పించి సామాజిక న్యాయం సాధించడానికి మార్గదర్శకంగా నిలిచిందని పేర్కొన్నారు. దళితులు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చూపిన దారి ప్రతి ఒక్కరూ అనుసరించాలని ఆయన పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ, సమసమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని సంకల్పించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేయడం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి.

ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, దళిత మోర్చా సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ కి ఘనంగా నివాళులు అర్పించారు.

# దార్లపల్లి లో అంబేద్కర్ 135వ జయంతి సంబరాలు



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం దార్లపల్లి గ్రామంలో అంబేద్కర్ 135వ జయంతి సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగిందని గ్రామ సర్పంచ్ తలారి దుర్గమ్మ బాలరాజు తెలిపారు అంబేద్కర్ గొప్ప మహానీయుడు ప్రపంచ జ్ఞాని అనేక దేశాల్లో ఆయనకంటూ ఒక గుర్తింపు ఉన్న వ్యక్తి మన బాబాసాహెబ్ అంబేద్కర్ మన రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ మన రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదిన సందర్భంగా గ్రామ పెద్దలకు గ్రామ ప్రజలకు యువకులకు జయంతి సంబరా లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియపరుస్తున్నాను అని గ్రామ సర్పంచ్ తలారి దుర్గమ్మ బాలరాజు తెలిపారు

## పుల్కల్ మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు

## ఈ సందర్భంగా ఎంఆర్ పిఎస్ పుల్కల్ మండలం అధ్యక్షులు బాల్ రాజ్ మాదిగ మాట్లాడుతూ



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా మీ అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ కులమతాలకు అతీతంగా ప్రతి బిడ్డ చదువుకోవాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కలలు కన్నారు. అందరికీ సమానహక్కులు కల్పించిన మహనీయుడుఆయన. ఓటు హక్కు ద్వారా సామాన్యుడికి కూడా పాలకుడిని ఎన్నుకునే శక్తిని ఇచ్చారని! కేవలం వ్యక్తిగత ఎదుగుదలే కాకుండా, సమాజం కోసం మనం ఏం చేస్తున్నాం అనేది ముఖ్యం. ఆయన చూపిన బాటలో నడుస్తూ మన గ్రామాన్ని, మన మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అంబేద్కర్, కేవలం ఒక వర్గానికి చెందిన వారు కాదు, ఆయన దేశం గర్వించదగ్గ ప్రపంచ మేధావి అని, ఆయన ఆశయాలతో వివక్ష లేని సమాజం కోసం పోరాడాలని కోరారు

# ఘనంగా అంబేద్కర్ 135 జయంతి ఉత్సవాలు

## గిరిజన విద్యార్థి సంఘం పుల్కల్ మండల అధ్యక్షుడు జై సింగ్ నాయక్ ఆధ్వర్యంలో

**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** పుల్కల్ మండల గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షుడు, మరియు ఉమ్మడి మెదక్ జిల్లా కన్వీనర్, జై సింగ్ నాయక్, ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, 135 వ జయంతి ఉత్సవాలను, ఆయన ఘనంగా నిర్వహించారు, అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన , జనాలను సమీకరించి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని అందరితో కలిసి ఘనంగా నిర్వహించారు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి, పూలమాలవేసి, కొబ్బరికాయలు కొట్టి ఎంతో సంతోషంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఎంతో సంతోషంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా జయపాల్ నాయక్ మాట్లాడుతూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, అణగారిన వర్గాలకు ఒక దారి చూపిన మహానీయుడని, కుల మతాలకు అతీతంగా, ప్రతి బిడ్డ చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆయన కలలు కన్నారని, అందరికీ సమాన హక్కులు కల్పించిన మహనీయుడని, ఆయన ఓటు హక్కు ద్వారా సామాన్యుడికి కూడా, పాలకుడిని ఎన్నుకునే శక్తి ఇచ్చారని, కేవలం వ్యక్తిగత ఎదుగుదలే కాకుండా, సమాజం కోసం మనం ఏం చేస్తున్నాం అనేది ముఖ్యం, ఆయన చూపిన బాటలో నడుస్తూ, మన గ్రామాన్ని మండలాన్ని, అభివృద్ధి పథంలో, నడిపించడమే మనము ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని ఈ సందర్భంగా ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో పెద్దలు చిన్నలు ముఖ్యంగా యువకులు భారీ ఎత్తులో పాల్గొన్నారు



# విరాట్ హిందూ సమ్మేళనం



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ 14 (ప్రజాబలం ప్రతినిధి)** మంగళవారం రోజు శివనగర్ శివాలయంలో విరాట్ హిందూ సమ్మేళనం శివనగర్ బస్తీ సిరిసిల్ల ఆహ్వాన పత్రికను అధ్యక్షులు సిరిపురం కృష్ణ , హనుమంతు పంతులు ఆవిష్కరణ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో శివనగర్ బస్తీకి చెందిన హిందూ బంధువులందరూ విరాట్ హిందూ సమ్మేళనం సిరపురం కృష్ణ, శివాలయం అర్చకులు హనుమంతు పంతులు, నాగుల శ్రీనివాస్, బూట్ల సతీష్, శ్రీరాముల వేణుగోపాల్, గుంటుక పురుషోత్తం, బైరి రాజమల్లు, చిలుక వేణు కిరణ్, రవీందర్, మాదాస్ శ్రీనివాస్, మద్దిరాల సూర్య వంశీ, సూరం వినయ్, బొజ్జ శ్రీనివాస్, సుంచు ప్రకాష్, మాదాస్ దేవదాస్ తదితరులు పాల్గొన్నారు

## మృత్యువు అంచున ఉన్న వ్యక్తికి పునర్జన్మనిచ్చిన 'ఖాకీ' హీరోలు

బాన్సువాడ, ఏప్రిల్ 13:బాన్సువాడ పట్టణంలో సోమవారం నాడు ఒక ఉత్కంఠభరితమైన సంఘటన చోటుచేసుకుంది. ఆస్తి పంపకాల విషయంలో తనకు అన్యాయం జరిగిందని మనస్తాపం చెందిన గూడెం గల్లికి చెందిన రంగరి వెంకటి (55), ఆత్మహత్యే శరణ్యమని భావించి ఉరి వేసుకునే ముందు డయల్ 100కు సమాచారం అందించారు. క్షణాల్లో స్పందించిన పోలీసులు మృత్యువుతో పోరాడుతున్న ఒక నిండు ప్రాణాన్ని కాపాడి మానవత్వాన్ని చాటుకున్నారు.?సమాచారం అందిన వెంటనే బ్లూ కోల్ట్స్ సిబ్బంది రంగంలోకి దిగారు. స్థానికుల సహాయంతో ఖచ్చితమైన చిరునామాను సేకరించిన పోలీసులు, లోపల గడియ పెట్టుకున్న తలుపులను ఏమాత్రం ఆలస్యం చేయకుండా పగలగొట్టారు. అప్పటికే వెంకటి ఉరి వేసుకొని కొన ఊపిరితో వేలాడుతుండటం గమనించి, తక్షణమే అతడిని కిందికి దించి ప్రాథమిక చికిత్స అందిస్తూ హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. సకాలంలో వైద్య సాయం అందడంతో బాధితుడు ప్రాణాపాయం నుండి బయటపడ్డాడు.?విధి నిర్వహణలో అత్యంత సాహసాన్ని, సమయస్ఫూర్తిని ప్రదర్శించి ప్రాణాలను కాపాడిన పోలీసు కానిస్టేబుల్ డి. నవీన్ మరియు హోంగార్డ్ రాములులను జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర ప్రత్యేకంగా అభినందించారు.

# నెక్లెస్ రోడ్లో గ్రూప్-1 ఆఫీసర్స్ సెక్లాథాన్ కార్యక్రమం



హైదరాబాద్ గ్రూప్-1 ట్రైనింగ్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో సెక్లాథాన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, మర్రి చెన్నరెడ్డి మానవ వనరుల అభివృద్ది సంస్థ డైరెక్టర్ శాంతికుమారి, జీహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్, కోర్సు డైరెక్టర్ అరుణ్ కుమార్, తదితరులు పాల్గోన్నారు.

మంత్రి వాకిటి శ్రీహరి గ్రూప్ ఆఫీసర్స్ సెక్లాథాన్ ను జెండా ఊపి ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రైజింగ్ తెలంగాణ నినాదం వ్యాప్తి, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై ప్రజలకు అవగాహన కల్పించాలనే ఆలోచనతో గ్రూప్-1 ఆఫీసర్స్ సైక్లాథాన్ నిర్వహించారు. ఈ సైక్లాథాన్ లో




200 మంది గ్రూప్-1 ట్రైనింగ్ ఆఫీసర్స్ పాల్గోన్నారు.

# ఒంగోలులో దారుణం!.
# తల్లినే నిప్పంటించిన కన్నకొడుకు.




.ప్రకాశం జిల్లాలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. ఒంగోలులోని గద్దలగుంట రామాలయం ఎదురుగా ఉన్న ఇంట్లో ఓ మహిళను ఆమె కన్నకొడుకే నిప్పంటించినట్టు సమాచారం. ఈ ఘటనలో మంటల్లో తీవ్రంగా కాలిపోయిన మహిళ అక్కడికక్కడే మృతి చెందింది.సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది వెంటనే చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. విషయం తెలిసిన ఒంగోలు ఒకటో పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనకు గల పూర్తి కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# కేబినెట్ లో కోమటిరెడ్డి బ్రదర్స్ ఇద్దరూ ఉంటే తప్పు ఏంది ?

## పునర్విభజన దక్షిణాది రాష్ట్రాలకు రాజకీయంగా దెబ్బతీసే కుట్ర ఇది టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్...జగ్గా రెడ్డి

హైద్రాబాద్ ఏప్రిల్ 14 సీఎం రేవంత్ రెడ్డి .. పునర్విభజన పై దక్షిణాదికి అన్యాయం అని చెప్పింది నిజమేనని
దక్షిణాది రాష్ట్రాలకు రాజకీయంగా దెబ్బతీసే కుట్ర ఇది అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్...జగ్గా రెడ్డిఅన్నారు మంగళవారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ
బండి సంజయ్ ఏం మాట్లాడిన పట్టించుకోవద్దన్నారు ఫోన్గులేటి శ్రీనివాసరెడ్డి పై హరీష్ రావు అభియోగం కి విలువ లేదుసంగారెడ్డి, పటాన్ చేరు పరిధిలో పొంగులేటి భూదందా లు ఇప్పటి వరకు లేవుసీతక్క పై ఎతీం నేతల వి కామన్ సెన్స్ లేని ఆరోపణలు అన్నారు.
కేబినెట్ లో కోమటిరెడ్డి బ్రదర్స్ ఇద్దరూ ఉంటే తప్పు ఏంది ?
సీఎం కి కూడా ఇదే చెప్తాకోమటిరెడ్డి నీ కంటిన్యు చేయాలి..రాజగోపాల్ రెడ్డి కి కూడా కేబినెట్ లోకి తీసుకోవాలన్నారు.
కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫ్లో లో పిసిసి చీఫ్ జగ్గారెడ్డి అని అన్నారు
. అది చర్చ కాదు
.మూడేళ్ల కో..నాలుగు ఏండ్ల కో అన్నట్టు వెంకన్న అన్నాడు
మహేష్ గౌడ్.. కంటిన్యు కూడా కావచ్చు
దీని మీద ఒకరిద్దరు బీసీ బ్రదర్స్ మాట్లాడారు
ఊర్లో రెడ్డి..బీసీ లు కలిసి ఉంటాం.. కలిసి పని చేస్తాం

ఆ కామెంట్స్ చూసి నేను ఫీల్ అయ్యనన్నారు
దీ=గా అధికారంలో ఉన్నప్పుడు
జవీ రాజ... అధ్యక్షుడు శీఏఅప్పుడు ఎందుకు



స్పందించిన బ్రదర్స్..బీసీ ల మీద మీకే ప్రేమ ఉన్నట్టు మాట్లాడతారు
నాది జనరల్ సీటు.. వచ్చే ఎన్నికల్లో నా భార్య(బీసీ) పోటీ చేయిస్తున్న

అడగలేదు.అప్పుడు కేసీఆర్ కి మీడియా భయపడిందిపదేండ్లు ఎవరైనా దళితున్ని సీఎం ఎందుకు చేయలేదు అని అడిగారా..!?అని ప్రశ్నించారు.

# బాబాసాహేబ్ ఐడియాలజీ నిరంతరం మనమధ్యే వుంటుంది



హైదరాబాద్ భారత రాజ్యంగా నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా లిబర్టీ సర్కిల్ లోని ఆయన విగ్రహానికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సోమవారం అర్ధరాత్రి నివాళులర్పించారు. ది యునైటెడ్ ఫోరం ఫర్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని బాబాసాహెబ్ బర్త్ డే కేక్ కట్ చేసారు.

కవిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిదంటే అది బాబాసాహెబ్ అంబేద్కర్ బిక్షే. ఆర్టికల్ 3 అనే శక్తి ఇవ్వటం కారణంగే తెలంగాణ ఏర్పాటుకు పునాది పడింది. అంబేద్కర్ అంటే సాధారణ వ్యక్తి కాదు. ఆయన ఒక ఐడియాలజీ. ఈ భూమి మీద ఎవరైనా యాంటీ అంబే?డ్కర్ ఉన్నారంటే అది రేవంత్ రెడ్డి మాత్రమే. బాబా సాహెబ్ 135 వ జయంతి సందర్భంగానైనా ఆయనకు బుద్ది వచ్చి పేదలకు మంచి చేయాలి. ఇప్పటికీ కూడా ప్రతి చోట దళితులు, మహిళలపై ఆకృత్యాలు ఇంకా పెరుగుతున్నాయి. రాష్ట్రంలో ఏ ప్రాజెక్ట్ కట్టినా సరే దళితులే భూములు కోల్పోతున్నారు. దళితులకు ఇచ్చిన అసైన్డ్ భూములను ప్రభుత్వాలు లాక్కుంటున్నాయి. ఈ పరిస్థితిని సవరించుకుంటూ పేదల భూములను కాపాడుకుంటూ ముందుకు వెళ్లాల్సిన సందర్భం ఇది. మనం వెలుగుమట్లలో చూశాం. పరిగిలో కూడా అసైన్డ్ భూములనే పెద్ద ఎత్తున తీసుకుంటున్నారు. అక్కడ 12 వందల ఎకరాలు సేకరిస్తే అందులో వెయ్యి ఎకరాలు అసైన్డ్ భూములే. బాబా సాహెబ్ అంటేనే ధైర్యం. ఆయనిచ్చిన ధైర్యంతో పేదవాళ్లకు న్యాయం చేసేలా ప్రభుత్వంపై పోరాటం చేస్తామని అన్నారు. ఈ భూమి మీద ఎవరైనా యాంటీ అంబేద్కర్ ఉన్నారంటే అది రేవంత్ రెడ్డి మాత్రమే. బాబా సాహెబ్ 135 వ జయంతి సందర్భంగానైనా ఈ ప్రభుత్వానికి బుద్ది రావాలి. వాళ్లు పేదల పక్షాన నిలబడాలి. అంబేద్కర్ గారంటే ఒక సాధారణ మనిషి కాదు. ఆయన ఒక ఐడియాలజీ, ఒక థాట్. ఆయన ఐడియాలజీ నిరంతరం మన మధ్యనే ఉంటుందని అన్నారు.

# పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

## - ఎన్టీఆర్, చంద్రబాబుల ఆశయ సాధనే మన మార్గం
## - పార్టీ కోసం ప్రత్యేక సమయాన్ని కేటాయించి టీడీపీ బలోపేతానికి కృషి చేయండి
## "కాఫీ కబుర్లు" కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ ఇన్చార్జిలకు మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం

మంగళగిరి:- పార్టీ సిద్ధాంతాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని, పార్టీ సిద్ధాంతాలే నాయకత్వానికి బలం అని విద్య, ఐటి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ పిలుపునిచ్చారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ క్లస్టర్ ఇన్చార్జుల శిక్షణ తరగతుల్లో భాగంగా "కాఫీ కబుర్లు" కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... తెలుగుజాతి విశ్వఖ్యాతి అంటే గుర్తుకు వచ్చేది అన్న ఎన్టీఆర్. తెలుగు జాతి శక్తి ఏంటో ప్రపంచానికి చూపించిన వ్యక్తి చంద్రబాబు. వీరిద్దరూ బలమైన సిద్ధాంతాలతోనే విజయం సాధించారని, వారిని ఆదర్శంగా తీసుకోవాలని నేతలకు మంత్రి సూచించారు.



సిద్ధాంతాలే నాయకత్వానికి బలం

"ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మాత్రమే కాకుండా, వాటి వెనుక ఉన్న పార్టీ సిద్ధాంతాలను కూడా ప్రజలకు వివరించడం అత్యంత కీలకం. కార్యకర్తల మధ్య



ఐక్యత, క్రమశిక్షణ ఉంటేనే పార్టీ మరింత బలపడుతుంది. సిద్ధాంతాలపై ఆధారపడి ప్రజల్లో విశ్వాసం పెంచుకుంటేనే దీర్ఘకాలిక రాజకీయ విజయాలు సాధ్యమవుతాయి. సిద్ధాంతపరంగా ఎదిగిన నాయకత్వమే పార్టీ భవిష్యత్తును నిర్ణయిస్తుంది" అని మంత్రి తెలిపారు.

ఆరు ముఖ్య సిద్ధాంతాలు గ్రామస్థాయికి తీసుకెళ్లాలి

"ఎన్ని పనులున్నా సీఎం గారు, నేను ప్రతి వారం ఏదో ఒక ఒక రోజు పార్టీ కార్యాలయంలో గడుపుతూ ప్రజా సమస్యలను వింటూ పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నాం. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త ప్రత్యేక సమయం కేటాయించాలి. పార్టీ ప్రవేశపెట్టిన ఆరు ముఖ్య సిద్ధాంతాలను గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లి ప్రజల్లో చైతన్యం కల్పించాలి" అని సూచించారు.

పార్టీతో కార్యకర్తలను అనుసంధానం చేసేది మై టీడీపీ యాప్

"ప్రతి బూత్, క్లస్టర్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడం అత్యవసరం. రాజకీయాల్లో కొత్త తరాన్ని ప్రోత్సహిస్తూ, సిద్ధాంతపరంగా శిక్షణ పొందిన నాయకత్వాన్ని నిర్మించాల్సిన అవసరం ఉంది. "మై టీడీపీ" యాప్ ద్వారా కార్యకర్తలు తమ కార్యకలాపాలను తప్పనిసరిగా నమోదు చేయాలి. ప్రతి ఒక్కరి పనితీరును పార్టీ అధినేత పర్యవేక్షిస్తున్నారు. వ్యక్తిగత పనులు పూర్తిచేసుకుని కొంత సమయం కేటాయించి క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి వాటిని అధికారుల ద్వారా పరిష్కరించేందుకు కృషి చేయండి. సంక్షేమ పథకాల అమలు, ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించండి. కష్టపడిన వారికి తగిన గుర్తింపు తప్పకుండా లభిస్తుంది" అని హామీ ఇచ్చారు.

రెడ్ బుక్ సమాజ బాగు కోసం..రాజారెడ్డి రాజ్యాంగంతోఈ విధ్వంసం

"గతంలో దేవాలయంలాంటి తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై, చంద్రబాబు గారి ఇంటిపై, నాయకులపై వైసీపీ నాయకులు దాడులు చేశారు. కార్యకర్తలను హింసించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలపై దమనకాండకు పాల్పడ్డారు. అమర్నాథ్ గౌడ్, అబ్దుల్ సలాం, తోట చంద్రయ్యలను వెంటాడి మరీ చంపారు. డా.సుధాకర్, కోడెల శివప్రసాద్, మిస్బా అనే చిన్నారిలను వేధించి మరణానికి కారకులయ్యారు. అధికారంలో ఉన్నప్పుడు విధ్వంసం-దాడులు-హత్యలు-అవినీతితో చెలరేగిపోయిన జగన్..అధికారం పోయాక కూటమి ప్రభుత్వంపై విషప్రచారాలతో విరుచుకుపడుతున్నాడు. ఐకమత్యంగా పోరాట స్ఫూర్తితో వైసీపీ ఫేక్ ఫ్యాక్టరీ నుంచి వచ్చే ఫేక్ సమాచారాన్ని తిప్పికొట్టండి. నా రెడ్ బుక్ సమాజ బాగు కోసం అయితే, రాజారెడ్డి రాజ్యాంగంతో జగన్ సమాజాన్ని నాశనం చేయాలనుకున్నాడు. ఏ ఆత్మ చెప్పిందో కానీ మావిగన్ అంటూ కలవరిస్తున్నాడు జగన్. --

నేతల మధ్య సఖ్యత ముఖ్యం

"రాష్టంలో కూటమి ప్రభుత్వం ఉంది కాబట్టే అమరావతికి చట్టబద్ధత వచ్చింది, విశాఖ ఉక్కు పరిరక్షణ జరిగింది, రాష్ట్రానికి ప్రత్యేక నిధుల సాధన వంటి విజయాలు సాధ్యమవుతున్నాయి. పొత్తు ధర్మాన్ని పాటిస్తూ కూటమి భాగస్వాములతో కలిసి పనిచేయాలి. కుటుంబంలా ఐక్యంగా ఉంటేనే ప్రభుత్వం స్థిరంగా ఉంటుంది. కుటుంబసభ్యుల మధ్య కలహాలు వస్తే అంతా కలిసి కూర్చుని మాట్లాడుకుని పరిష్కరించుకున్నట్టే, కూటమి నేతలు కుటుంబంలా కూర్చొని చర్చించుకుని విభేదాలు విడనాడలి-- అని సూచించారు.

# స్నేహితుల దాడిలో యువకుడి మృతి



హైదరాబాద్ పాతబస్తీలో హత్య కేసు నమోదయింది. తలబ్కట్టా ప్రాంతంలో స్నేహితుడి దాడిలో గాయపడిన సయ్యద్ అబ్దుల్ ఖాదర్ అలీ (వయస్సు 20 సంవత్సరాలు, వృత్తిరీత్యా ఆటో డ్రైవర్) చికిత్స పొందుతూ మృతి చెందాడు. సయ్యద్ అబ్దుల్ ఖాదర్ అలీ ప్రతిరోజూ తన స్నేహితులతో కలిసి గంజాయి, మద్యం సేవించేవాడు. ఈరోజు అతని స్నేహితుడు ఖాదర్ ఇంటికి వచ్చాడు. గొడవ జరుగుతున్నప్పుడు ఖాదర్ తన స్నేహితులతో కలిసి గంజాయి సేవించాడు. స్నేహితుల దాడిలో మృతుడు ఖాదర్ గాయపడి కిందపడిపోయాడు. స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకుని, గాయపడిన వ్యక్తిని చికిత్స కోసం సమీప ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఖాదర్ మరణించాడు.

హత్య జరిగినట్లు సమాచారం అందుకున్న భవానీ నగర్ పోలీసులు ఆసుపత్రికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. భవానీ నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఎక్సైజ్ కానిస్టేబుళ్ల బదిలీల ప్రక్రియను చేపట్టాలి

హైదరాబాద్ గత ఎనిమిది ఏళ్లకు పైగా బదిలీలకు నోచుకోని ఎక్సైజ్ కానిస్టేబుళ్ల బదిలీల ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టడం పట్ల బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు సమాచారంలో మాట్లాడుతూ.... ఎక్సైజ్ శాఖ కమిషనర్ హరి కిరణ్ మీద జరుగుతున్న ప్రచారాన్ని బీసీ పొలిటికల్ జేఏసీ తీవ్రంగా ఖండిస్తుందని పేర్కొన్నారు.ఐఏఎస్ స్థాయి అధికారులు ఆ విధంగా ఎక్కడ మాట్లాడడం జరగదని, ఒకవేళ కమిషనర్ హరి కిరణ్ తప్పుగా మాట్లాడడం జరిగితే అట్టి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తామని అన్నారు. ఈ వ్యవహారంలో అక్రమ ప్రమోషన్ తో వచ్చిన ఉద్యోగుల జేఏసీ చైర్మెన్ లచ్చిరెడ్డి పెన్ డౌన్ చేస్తామని మాట్లాడటం విడురంగా ఉందన్నారు.

గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నాలుగు ఏళ్లు కనబడకుండా పోయిన లచ్చిరెడ్డి నేడు నీతి వాక్యాలు మాట్లాడడం సరికాదని, లచ్చిరెడ్డి నాలుగేళ్ల పాటు ప్రభుత్వం కన్నుగప్పి వేతనం పొందడం జరిగిందని విమర్శించారు. ఉద్యోగుల మనోభావాలను దెబ్బతీస్తున్న లచ్చిరెడ్డికి నాలుగేళ్లపాటు మెడికల్ లీవ్ ఏ విధంగా మంజూరు అవుతుందని ప్రశ్నించారు. సమాచార హక్కు చట్టం ద్వారానే లచ్చిరెడ్డి అక్రమాలను, అక్రమ వేతనం పొందినట్లు, అక్రమంగా ప్రమోషన్ పొందినట్లు ఆధారాలు సేకరించి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. లచ్చిరెడ్డి అక్రమ పదోన్నతి వ్యవహారంలో ప్రభుత్వం స్పందించకపోతే హైకోర్టులో రిట్ వేయడం జరుగుతుందన్నారు. తహసీల్దారుగా పనిచేసినప్పటి నుంచి నేటి వరకు లచ్చిరెడ్డి అక్రమాల చిట్టా తమ దగ్గర భద్రంగా ఉందని హెచ్చరించారు. హరికిరణ్ పై జరుగుతున్న కుట్రల వ్యవహారంలో

ప్రభుత్వ స్పందించి విచారణ చేపట్టాలని, అదేవిధంగా లచ్చిరెడ్డి అక్రమాలపై కూడా ప్రభుత్వం విచారణ చేసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## విద్యార్థిని గొలుసులతో బంధించిన స్కూల్ నిర్వహకులు

నంద్యాల బనగానపల్లెలో ఒక విద్యార్థిని ఇనుప సంకెళ్లతో రోడ్డుపైకి తీసుకురావడం తీవ్ర కలకలం సృష్టించింది. అల్లరి చేస్తున్నాడనే కారణంతో స్కూల్ నిర్వాహకులు ఆ బాలుడిని గొలుసులతో బంధించి తాళం వేసినట్లు సమాచారం. ఈ ఘటన స్థానికులను, తల్లిదండ్రులను షాక్కు గురిచేసింది. దీనిపై విచారణ జరుగుతోంది.

## బాబా సాహెబ్ కు సిఎం చంద్రబాబు నివాళి

తాడేపల్లి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, మాదిగ కార్పొరేషన్ ఛైర్మన్ ఉండవల్లి శ్రీదేవి, , లిడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు, పలువురు నేతలు పాల్గొన్నారు.

## వీ ఆర్ కు మీర్ పేట సిఐ శంకర్ కుమార్ నాయక్

హైదరాబాద్ మీర్పేట్ సీఐ శంకర్ కుమార్ నాయక్ ను హైదరాబాద్ కమిషనర్ సజ్జనార్ హెడ్ క్వార్టర్స్ కు అటాచ్ చేసారు. పెద్ద మొత్తంలో డబ్బులు మరియు మద్యం బాటిల్లు వసూలు చేస్తున్నట్టు పరుస ఆరోపణలు రావడంతో నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇటీవల ఓ జర్నలిస్ట్, అతని తల్లి తమ బంధువుల నుంచి తమకు ప్రాణా హాని ఉందని మీర్పేట్ పోలీసులను ఆశ్రయించినప్పటికీ ఎలాంటి చర్యలు సీఐ శంకర్ కుమార్ నాయక్ తీసుకోలేదు. రెండు రోజుల క్రితం గతంలో పోలీసులకు ప్రాణా హామీ ఉందని ఫిర్యాదు చేసిన జర్నలిస్ట్ , అతని కుటుంబ సభ్యులపై కత్తి కర్రలతో ఇంట్లోకి ప్రవేశించి ఆరుగురు వ్యక్తులు దాడి చేసారు.

ఇంట్లోకి ప్రవేశించి దాడి చేసిన వ్యక్తులపై కాకుండా తీవ్రంగా గాయపడిన జర్నలిస్ట్ శివ, అతని తండ్రిపై ఎలాంటి ఎంక్వయిరీ చేయకుండా మీర్పేట్ సిఐ శంకర్ కుమార్ కేసు నమోదు చేసాడు. గతంలో కూడా మీర్పేట్ సిఐ శంకర్ కుమార్ నాయక్, ఎస్ఐలు పెద్ద మొత్తంలో డబ్బులు మరియు మద్యం బాటిల్లు బాధితుల వద్ద వసూలు చేస్తున్నారని వరుస ఆరోపణ వెల్లువెత్తాయి.

## అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్

### రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఘనంగా బాబాసాహెబ్ కు నివాళి

విజయనగరం,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు విజయనగరంలో ఘనంగా జరిగాయి. ?మంగళవారం స్థానిక బాలాజీ జంక్షన్లోని అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర ఎంఎస్ఎమ్ఈ, సెర్ప్, ఎన్నారై సాధికారత సంబంధాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా ఇంచార్జి కలెక్టర్ సేధు మాధవన్, విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ ఛైర్పర్సన్ పాలవలస యశస్వి, జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, మున్సిపల్ కమిషనర్ బాలాస్వామి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి ఎం.అన్నపూర్ణ, ఎస్సీ కార్పొరేషన్ ఈడి వెంకటేశ్వరరావు, ఇతర ఉన్నతాధికారులు, నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి దిశానిర్దేశం చేసే అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగంలోని రైట్ టు లివ్, రైట్ టు ఈక్వాలిటీ, రైట్ టు స్పీచ్ వంటి ప్రాథమిక హక్కుల వల్ల సమాజంలో ప్రతి వర్గానికి, ప్రతి కులానికి సమానత్వం మరియు గౌరవం లభిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ?చిన్నతనంలో తాను ఎదుర్కొన్న వివక్షను మరెవరూ ఎదుర్కోకూడదనే ఉద్దేశంతో, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ నిరంతరం శ్రమించారని గుర్తుచేశారు. నేడు వెనుకబడిన వర్గాల కుటుంబాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయంటే అది ఆయన కల్పించిన రాజ్యాంగ ఫలాలేనని స్పష్టం చేశారు. ప్రతి ఏటా ప్రభుత్వం తరపున ఈ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని, భావితరాలకు ఆయన ఆశయాలను, గొప్పతనాన్ని తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు.

### అంబేద్కర్ మార్గాన్ని అనుసరించాలి

సికింద్రాబాద్. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నియోజకవర్గంలో పలు చోట్ల నిర్వహించిన జయంతి కార్యక్రమాలలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొని, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. నివాళులు అర్పించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అంటరానితనంతో కులవివక్షకు గురై కూడా ఉన్నత విద్యను అభ్యసించి దేశం గర్వించే అత్యున్నత స్థాయికి అంబేద్కర్ ఎదిగారని గుర్తు చేశారు. ప్రపంచంలో బలమైన ప్రజాస్వామ్య దేశంగా మన దేశం నిలవడానికి కారణమైన వారు రచించిన రాజ్యాంగ విలువలేనని, సమాన అవకాశాలు, హక్కులు అందించి, ప్రతి పౌరుడికి రాజ్యాంగ రక్షణ కల్పించిన వారి ఆశయ సాధనను కీర్తించారు. వారి మార్గాన్ని అనుసరించి నవ భారత నిర్మాణంలో మనందరం పాలుపంచుకోవాలని చెప్పారు.

# గులాబీ దళం రివర్స్ గేర్

## బీఆర్ఎస్ పార్టీ పేరు మార్చే ఆలోచనలో కేసీఆర్..?

హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీ మళ్లీ టీఆర్ఎస్గా మారుతుందా అనే అంశం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీస్తోంది. వరుస ఎన్నికల్లో ఎదురైన పరాజయాలు, పార్టీ కేడర్ నుంచి వస్తున్న ఒత్తిడి నేపథ్యంలో అధిష్టానం కీలక నిర్ణయం తీసుకునే దిశగా కదులుతోందనే ప్రచారం వేగంగా విస్తరిస్తోంది. టీఆర్ఎస్ అనే పేరుతోనే ప్రజల్లో బలమైన గుర్తింపు ఏర్పడిందని, ఆ పేరును మార్చిన తర్వాతే పార్టీకి గడ్డుకాలం మొదలైందనే అభిప్రాయం పలువురు నేతలు బహిరంగంగానే వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో రాబోయే ఎన్నికల్లో తిరిగి బలపడాలంటే పాత పేరుకే మళ్లాలని పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. 2001లో కేసీఆర్ తెలంగాణ ఉద్యమ లక్ష్యంతో పార్టీని స్థాపించిన తర్వాత టీఆర్ఎస్ పేరు ప్రజల్లో బలంగా నాటుకుపోయింది. నీళ్లు, నిధులు, నియామకాల వంటి అంశాలతో ప్రజల్లో సెంటిమెంట్ను పెంచుకున్న ఆ పార్టీ,

తెలంగాణ ఆవిర్భావం తర్వాత 2014, 2018 ఎన్నికల్లో వరుస విజయాలు సాధించి అధికారాన్ని నిలబెట్టుకుంది. టీఆర్ఎస్ అంటే తెలంగాణ, తెలంగాణ అంటే టీఆర్ఎస్ అనే స్థాయిలో ఆ బ్రాండ్ గుర్తింపు ఏర్పడింది. అయితే 2022 డిసెంబర్ 9న పార్టీ పేరును బీఆర్ఎస్గా మార్చుతూ జాతీయ రాజకీయాల్లో అడుగుపెట్టాలనే లక్ష్యంతో కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. దేశవ్యాప్తంగా విస్తరించాలనే ఉద్దేశంతో పలు రాష్ట్రాల్లో పర్యటనలు చేసి రైతు అజెండాను ముందుకు తెచ్చారు.అయితే ఈ మార్పు తర్వాత పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అధికారాన్ని కోల్పోవడం, పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా దక్కకపోవడం వంటి పరిణామాలు పార్టీని వెనక్కి నెట్టాయి. ఉపఎన్నికల్లో కూడా ఆశించిన ఫలితాలు రాకపోవడం, కేడర్లో అసంతృప్తి పెరగడం



గమనార్హం. బీఆర్ఎస్గా మారిన తర్వాత తెలంగాణ సెంటిమెంట్ దూరమైందని, ప్రజలు పార్టీ నుంచి దూరమయ్యారనే అభిప్రాయం బలపడుతోంది. గులాబీ జెండా, టీఆర్ఎస్ పేరుతో ఉన్న అనుబంధాన్ని

కోల్పోవడం రాజకీయంగా నష్టమేనని పార్టీ లోపలే చర్చ జరుగుతోంది.ఇక పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు ఈ చర్చను మరింత వేడెక్కించాయి. మంచిర్యాల జిల్లాలో జరిగిన కార్యక్రమంలో పార్టీ పేరు మార్పుపై కేడర్ అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటామని చెప్పడం ప్రాధాన్యం సంతరించుకుంది. గతంలో ఎప్పుడూ ఈ అంశంపై మాట్లాడని ఆయన ఇప్పుడు స్పందించడం వెనుక వ్యూహం ఉందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పార్టీని తిరిగి టీఆర్ఎస్గా మార్చితే జాతీయ రాజకీయాల నుంచి కొంత దూరం కావాల్సి వస్తుందని, రాష్ట్ర రాజకీయాలపైనే దృష్టి కేంద్రీకరించాల్సి ఉంటుందని విశ్లేషకులు చెబుతున్నారు.ఇటీవల చోటుచేసుకున్న వివిధ పరిణామాలు కూడా పార్టీకి ప్రతికూలంగా మారాయి. అగ్ని ప్రమాదాలు, అకాల వర్షాలు, పలు వివాదాలు,

నిరుద్యోగ సమస్యలు, సంక్షేమ పథకాల అమలుపై వచ్చిన విమర్శలు ప్రజల్లో వ్యతిరేకతను పెంచాయి. ఎన్నికల్లో వరుస పరాజయాలు పార్టీపై ప్రభావం చూపించాయి. జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించాలని

చేసిన ప్రయత్నాలు కూడా ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో పార్టీ భవిష్యత్తుపై కీలక నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఇదే సమయంలో కవిత కొత్త పార్టీ స్థాపనకు సిద్ధమవుతున్నారనే ప్రచారం కూడా రాజకీయ వాతావరణాన్ని వేడెక్కిస్తోంది. ఈ నెల 25న పార్టీని ప్రకటించే అవకాశముందని సమాచారం రావడంతో బీఆర్ఎస్ కేడర్లో కొత్త చర్చ మొదలైంది. ఒకవైపు కొత్త పార్టీ ప్రభావం, మరోవైపు ఇప్పటికే ఉన్న అసంతృప్తి మధ్య పార్టీ పేరు మార్పు అంశాన్ని ముందుకు తెచ్చారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కేడర్ దృష్టి మరల్చేందుకు లేదా ఐక్యతను కాపాడేందుకు ఈ వ్యూహం ఉపయోగపడుతుందా అనే కోణంలో కూడా విశ్లేషణ జరుగుతోంది.మొత్తానికి బీఆర్ఎస్ మళ్లీ టీఆర్ఎస్గా మారుతుందా లేదా అనే ప్రశ్నకు సమాధానం పార్టీ అధినేత తీసుకునే నిర్ణయంపైనే ఆధారపడి ఉంది. పేరు మార్పు ద్వారా పాత వైభవాన్ని తిరిగి సాధించగలదా? లేక ఇది కేవలం వ్యూహాత్మక చర్చగానే మిగిలిపోతుందా? అన్నది రాబోయే రోజుల్లో స్పష్టతకు రానుంది.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించిన తెలుగుదేశం పార్టీ నాయకులు



మైలవరంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు, శాసనసభ్యుని కార్యాలయం నందు గల అంబేద్కర్ చిత్రపటానికి, మైలవరం మాలపల్లి ఆదంపురం లొ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, విఘ్నేశ్వర హోటల్ ఎదురుగా గల అంబేద్కర్ విగ్రహములకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగు యువత ఆధ్వర్యంలో పూలమాలలు వేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినారు...ఈ సందర్భంగా తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ మాట్లాడుతూ చిన్నతనం నుండి ఎన్నో ఇబ్బందులు పడుతూ జీవితములో అంటరానితనం,కుల వివక్షత ఎదుర్కొని, ఉన్నతమైన చదువులు చదివి భారత రాజ్యాంగ నిర్మాణంలో భాగమై కులం మతాలకు అతీతంగా భారతదేశంలోనే గర్వించదగ్గ, కొనియాడదగిన నాయకుడుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి నిలిచారని ఆయన పోరాటం ఆయన ఆసియా సాధనను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి మనిషి ఉన్నతమైన చదువులు చదివి, ఉన్నతమైన స్థానంలో నిలవాలని, అంబేద్కర్ గారి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని జీవించాలన్నారు. భారతదేశంలోనే అత్యధిక ఆధారణ, అభిమానం కలిగిన నాయకులలో ప్రథమ స్థానంలో ఉన్నారన్నారు. అందుకనే అంబేద్కర్ ని భారత దేశ ఐకానిక్ స్టార్ అంటారన్నారు...

## ఇంటర్ ఫలితాల్లో సివి రామన్ జూనియర్ కాలేజ్ విద్యార్థుల ప్రభంజనం

వనపర్తి ఇంటర్ మొదటి సంవత్సరం ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో సివి రామన్ కాలేజీ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించారు సివి రామన్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు 2026 లొ విజయ పరంపరను కొనసాగించారు అసాధారణ ఫలితాలను సాధించడంలో సివి రామన్ జూనియర్ కాలేజీకి కె సాధ్యం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అధ్యాపక బృందానికి సివి రామన్ కరస్పాండెంట్ డాక్టర్ కే వీరయ్య అభినందనలు తెలిపారు 900 కు పైగా 130 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు ఎంపీసీ గ్రూపులో 993 మార్కులు మేఘన 992 అక్షయ 992 హన్సిక 992 సానియా 992 స్వాతి 991 శ్రావణి 989 సి ఆర్ సి రెడ్డి 988 తనుశ్రీ 988 కార్తిక అదే విధంగా బైపిసి గ్రూపులో 991 లక్ష్మీనారాయణ 986 సూర్య వర్షిని 979 మధుమోహన్ రెడ్డి 979 కావ్య ఎంఈసి గ్రూపులో 983 నందిని 967 జ్ఞానేశ్వరి సిసి గ్రూపులో 884 ఆర్ వైష్ణవి 828 రామాంజనేయులు విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారుఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కే వీరయ్య డైరెక్టర్ వెంకటేశ్వర్లు కుమారస్వామి ప్రిన్సిపాల్ జి వి ఎస్ ప్రకాష్ సీనియర్ అధ్యాపకులు శ్రీధర్ చంద్రశేఖర్ హనుమంతరావు మనీ వర్ధన్ మహేందర్ రమేష్ శేఖర్ గౌడ్ మహేష్ రవి సి.వి.రామన్ కాలేజ్ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఆశయ సాధనే ధ్యేయంగా ముందుకు సాగుతాం: ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

ఎస్.కోట/ఎల్.కోట, ఏప్రిల్ 14: భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి, అణగారిన వర్గాల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పేర్కొన్నారు. మంగళవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఎస్.కోట మరియు ఎల్.కోట జంక్షన్ల వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు ఆమె పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమసమాజ స్థాపన కోసం, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ గారు చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని కొనియాడారు. ఆయన అందించిన రాజ్యాంగ ఫలాలు సమాజంలోని చివరి వ్యక్తికి కూడా అందాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. పేద, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం అంబేద్కర్ గారు చేసిన కృషి చిరస్మరణీయమని, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ నియోజకవర్గంలోని ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.అంబేద్కర్ గారి సిద్ధాంతాలను కేవలం
స్మరించుకోవడమే కాకుండా, వాటిని ఆచరణలో పెట్టాలని ఆమె పిలుపునిచ్చారు. సామాజిక సమానత్వం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, నియోజకవర్గంలో విద్య, వైద్యం మరియు మౌలిక సదుపాయాల కల్పనలో అణగారిన వర్గాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.

# అంబేద్కర్ రాజ్యాంగం వల్లే అందరికీ అవకాశాలు సీఐ రామకృష్ణ

అంబేద్కర్ రచించిన రాజ్యంగం వల్లే సమాజంలో అందరికీ సమాన అవకాశాలు వస్తున్నాయని, అణగారిని వర్గాలకు ఎన్నో ఉద్యోగ, ఉపాధి, రాజకీయాల్లో రాణించగలగుతున్నారని పంజగుట్ట సీఐ రామకృష్ణ అన్నారు. పంజగుట్ట ప్రతాప్‌నగర్‌లో టీఎమ్మార్పీఎస్ యువసేన అధ్యక్షుడు నల్ల శివ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నరేష్ కుమార్, వెంకటేశ్వరకాలనీ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు రాములు చౌహాన్, యాకరి గణేష్, రజినీకాంత్, అశ్విలాల్, సురేష్, శివ, సంతోష్, చింటు, రాకేష్, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తీగలకుంటపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహంనికి పూల మాలవేసి నివాళు లర్పించినసర్పంచ్ మ్యకల స్వర్ణలత



కోహెడ సిద్దిపేట జిల్లా కోహెడ మండలం, తీగలకుంటపల్లి గ్రామంలో కులమత రహిత ఆధునిక భారతదేశం కోసం జీవితకాలం పోరాటం చేసిన రాజ్యాంగ నిర్మాత మహనీయులు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా..తీగలకుంటపల్లి అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన సర్పంచ్ మ్యాకల స్వర్ణలత-సురేందర్ రెడ్డి, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు యాటల మహేందర్. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాగుల మహేష్, కార్యదర్శి గౌతమ్, వార్డ్ సభ్యులు జాలిగాం మనీషా, సంపత్ దయ్యాల, స్వప్న, మహేందర్ పెరుగు, సంజీవ రెడ్డి, రేవోజు శంకర్, యటల మహేందర్, నక్క పరమేశ్వర్ రెడ్డి, మహిళ సంఘం సిఎ శనగరం పద్మ, అంగన్వాడి టీచర్ దనాబోయన సమ్మవ్వ, కరోబార్ మెట్టు వెంకట్ రెడ్డి, ఆశ వర్కర్స్ పుష్ప, రేవోజు లావణ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## తడ్కపల్లి గ్రామం లో అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు




సిద్దిపేట రాష్ట్ర ప్రజలందరికి డాక్టర్ బాబాసాహేబ్ అంబేద్కర్ 135వ జయంతి శుభాకాంక్షలు. ఎన్నో ఎళ్లుగా ఉన్న లోటు నేటితో తీరిపోయింది తడకపల్లిలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుచేయడం చాలా సంతోషంగా ఉంది.ఇచ్చిన మాట ప్రకారం సాయి ఆయన కుమారుడు గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుచేసినందుకు వారిని అభినందిస్తున్నా.గ్రామం మొదటిలోనే అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుచేయడం చాలా సంతోషంగా ఉంది. ఎవరు గ్రామానికి వచ్చిన మొదట ఆహ్వానం పలికేది అంబేద్కర్ అంబేద్కర్ స్ఫూర్తిని రగిలించే విధంగా గ్రామంలో ఆయన జయంతి రోజున విగ్రహం ఏర్పాటు చేయడం చాలా చాలా సంతోషం.కొంతమంది అనుకున్నట్లు అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి మాత్రమే నాయకుడు కాదు,ఆయన అందరివాడు కొంతమంది కావాలనే ఆయన్ను ఒక వర్గానికి ఆపాదించే కుట్రచేస్తున్నారు.భారతదేశం ప్రపంచంలో అదిపెద్ద ప్రజా స్వామ్య దేశంగా ఎదుగుతుంది అంటే అది అంబేద్కర్ రచించిన స్ఫూర్తి. అమెరికాలాంటి దేశంలోనే మహిళలకు ఓటు హక్కు రావాలంటే దశాబ్దాల కాలం పట్టింది కానీ మన దేశానికి స్వతంత్ర్యం వచ్చిన వెంటనే..రాజ్యాంగం ద్వారా ప్రతిఒక్కరికి ఓటు హక్కు కల్పించిన గొప్ప వ్యక్తి బాబాసహేబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్.నేటి యువత అంబేద్కర్ స్ఫూర్తిగా తీసుకోవాలి..పేదరికం అనేది చదవుకోవడానికి అడ్డు రాకోడదని అంబేద్కర్ చూసి నేర్చుకోవాలిఅంబేద్కర్ మంచి జీవితం అనుభవించాలంటే..విదేశాల్లో ఎక్కడైనా స్థిరపడేవారు కానీ దేశంలోని అణగారిన వర్గాల కోసం పోరాడి విజయం సాధించిన మహోన్నతవ్యక్తి అంబేద్కర్.అలాంటి గొప్ప వ్యక్తి ఆశయాలను రాష్ట్రంలో ముందుకు తీసుకుపోవాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం అలివికానీ హామీలు ఇచ్చి,గదెనెక్కి, ఏమిచేయలేక చేతులు ముడుచుకుని కూర్చుంది.చదవుకున్న పిల్లలకు 10వ తరగతి పాస్ అయితే రూ.10వేలు, ఇంటర్ పాస్ అయితే రూ.25 వేలు, డిగ్రీ పాస్ అయితే రూ.1లక్ష, పీజీ పాస్ అయితే రూ.2 లక్షలు ఇస్తామని చెప్పి ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను నమ్మించి మోసం చేశారు.ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో సర్టిఫికెట్లు రాకా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు చూస్తున్నాం.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండున్నర సంవత్సరాల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీ విద్యార్థులకు ఒక్క రూపాయికూడా ఇవ్వంలేదు.ఆనాడు కేసీఆర్ ఒక్కో విద్యార్థికి రూ.20లక్షలు ఇచ్చి విదేశాల్లో చదివించారు.దేశంలో 28 రాష్ట్రాలు ఉంటే..సచివాలయానికి అంబేద్కర్ పేరుపెట్టిన ఒకేఒక్క నాయకుడు మన కేసీఆర్.ఈ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా హైదరాబాద్ నడిబొడ్డున్న కేసీఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుచేస్తే..ఇది కేసీఆర్ పెట్టించుండు అని రేవంత్ రెడ్డి దానికి తాళం వేపించి పెట్టిండు.కనీసం అంబేద్కర్ కు దండ కూడా వేయని సంకుచిత మనస్తత్వం ఉన్న వ్యక్తి రేవంత్ రెడ్డి.ఇప్పటికైన కాంగ్రెస్ ప్రభుత్వం దళిత బంధు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాంయువత ఆన్‌లైన్ గేమ్ ఆడి జీవితాలు నశనం చేసుకోవద్దు. బెట్టింగులు ఆడి డబ్బులు వృదా చేసుకోవద్దు.డ్రగ్స్, మత్తుపదర్థాలకు వ్యసనాలుకు భానిసలు కాకుండా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చూపించిన బాటలో ముందుకు సాగండి.

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు: ఘనంగా నివాళులర్పించిన పోలీస్ కమిషనర్




కరీంనగర్ భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో వేడుకలను అత్యంత గౌరవప్రదంగా నిర్వహించారు.కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం కమిషనరేట్ కార్యాలయంలో డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. ఆధునిక భారతదేశ నిర్మాణంలో అంబేద్కర్ చేసిన కృషి అనన్యసామాన్యమని కొనియాడారు. సమానత్వం, న్యాయం మరియు సౌభాతృత్వం ప్రాతిపదికన సమాజాన్ని స్థాపించడానికి ఆయన చేసిన నిరంతర పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా, పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ రాజ్యాంగ విలువలను కాపాడాలని సి.పి. గౌష్ ఆలం స్పష్టం చేశారు. ప్రతి పౌరుడికి, ముఖ్యంగా అణగారిన వర్గాలకు హక్కులు అందేలా చూడటం మన బాధ్యత అని అన్నారు. ప్రజా సేవకులు అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని చిత్తశుద్ధితో, సామాజిక స్పృహతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కమిషనరేట్‌కు చెందిన అడిషనల్ డీసీపీ వెంకటరమణ, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు రజినీకాంత్, జానిమియా, కిరణ్ కుమార్, ఇన్స్పెక్టర్ సరిలాల్ సబ్ ఇన్‌స్పెక్టర్లు మరియు కమిషనరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# 15న జలధార అవగాహన కార్యక్రమాన్ని విధిగా నిర్వహించాలి కడప జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



బద్వేలు జలమే సంపద, జలమే జీవనాధారం.. అన్న సత్యాన్ని ప్రజలు గుర్తెరిగేలా.. 15వ తేదీన జలధార అవగాహన కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో.విధిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు.బద్వేలు నియోజకవర్గ పర్యటనలో భాగంగా.. సోమవారం రాత్రి బద్వేలు ఆర్డీవో కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీదర్ చెరుకూరి.. 'జలధార.. నీటి భద్రత-సాగు నీటి సంఘాల బాధ్యత' అమలు ప్రణాళికపై ఈ నెల న్15న అవగాహన కల్పించే కార్యక్రమంపై.. సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా.. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో నీటి భద్రత అందరి బాధ్యతగా భవించాలన్నారు. నీటి భద్రత మన అందరి సమిష్టి బాధ్యత అని, ఈ విషయంలో జిల్లాలోని సాగు నీటి సంఘాల బాధ్యత అత్యంత కీలకపాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. నీరు మనందరికీ సర్వస్వమని, నీటిని సంరక్షించుకోడానికే వంద రోజుల యాక్షన్ ప్లాన్ చేపట్టడం జరుగుతోందన్నారు. జలధార కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ నెల 15న ప్రతి గ్రామంలో జల చిత్రపటం ఆవిష్కరణ చేసి.. గ్రామంలో ప్రతీ ఒక్కరినీ భాగస్వామ్యం చేస్తూ.. అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. జలాధార కార్యక్రంలో నీటి వనరుకు సంబంధించి చర్చ జరగాలన్నారు. భూగర్భజల శాఖ వారు అందించే.. ఒక వాటర్ ఆడిట్ రిపోర్టు ఆధారంగా ప్రతి గ్రామంలో, గ్రామ సచివాలయంలో విలేజ్ టెక్నీకల్ అసిస్టెంట్ సహాయంతో.. జల వనరులకు సంబంధించి జల చిత్ర పటాన్ని తయారు చేయాలన్నారు. 15వ తేదీన ఉదయం 10 గంటలకు... జలాధార కార్యక్రమ ఉద్దేశ్యాన్ని చిత్రీకరించాలన్నారు. ఆ గ్రామంలో ప్రధాన నీటి వనరు, చెరువులు, కాలువల అనుసంధానం ఉందా, ఫీడ్ ఛానెల్స్ వున్నాయా ? అనే అన్ని అంశాలకు సంబంధించి.. రాంగోలి చిత్రంగా ఏర్పాటు చేసి.. గ్రామస్తులను ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం అయ్యేలా చూడాలన్నారు. నీటి భద్రతా కార్యక్రమంలో రైతులు, సాగునీటి సంఘాల లాంటి భాగస్వాములతో ఈ తరహా కార్యక్రమాలను మరింత ప్రధాన్యతతో పటిష్టంగా చేపట్టాలన్నారు. అందులో భాగంగా నీటి వనరులను గుర్తించడం నీటి భద్రత, సాగునీటి పొదుపు, కొత్త ఆయకట్టు మదుపు, వాగులు, చెరువుల అనుసంధానం, సూక్ష్మ సేద్యం, వర్షపు నీటిని ఒడిసి పట్టడం.. తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సాగునీటి సంఘాలను పటిష్టం చేసే దిశగా సంబందిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. భూగర్భ జలాలను పెంపొందించే దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేలు ఆర్డీఓ కార్యాలయం నుండి ఆర్డీవో చంద్రమోహన్, డ్వామా, డీఆర్డీఏ, భూగర్భ జల, మైనర్ ఇరిగేషన్ సంబందిత అధికారులు హాజరవ్వగా... మండలాల నుండి డ్వామా సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితోనే మహిళా రిజర్వేషన్ల అమలు: కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



హైదరాబాద్ మహిళలకు సమానత్వ హక్కు కోసం పోరాడిన మహనీయుడు రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. అంబేద్కర్ స్ఫూర్తితోనే కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం పార్లమెంట్ లో మహిళా రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టబోతోందని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ బిల్లుకు మద్దతు తెలపాలని కోరారు. ఈరోజు అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆ మహనీయుడి చిత్రపటానికి నివాళులు అర్పించారు.అణగారిన వర్గాల ప్రజల వెలుగు రేఖ: అంటరానితనాన్ని పాతాళానికి తొక్కి కుల రక్కసిని కూకటివేళ్లతో పెకలించేందుకు తన జీవిత సర్వస్వాన్ని ధారపోసిన మేధావి. భారత ప్రజాస్వామ్యానికి దిక్సూచి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్. అణగారినవర్గాల ఆత్మగౌరవ సూచిక అంబేద్కర్ అంటూ ఐక్యరాజ్యసమితి ప్రశంసించిందంటే అంబేద్కర్ ఎంత గొప్పవాడో అర్థం చేసుకోవాలి. ప్రతి ఒక్కరూ నిత్యం స్మరించుకోవాల్సిన మహనీయుడు అంబేద్కర్.ఆయన జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం. అత్యంత నిరుపేద కుటుంబంలో పుట్టి కిరోసిన్ దీపాల వెలుగుల్లో కష్టపడి చదువుకుని ప్రపంచమే గర్వించే స్థాయిలో గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మేధావి అంబేద్కర్. మన పొరుగు దేశాలతోసహా ప్రపంచంలోని ఎన్నో దేశాల్లో ప్రజాస్వామ్యానికి భంగం కలుగుతూ రాచరిక పాలన కొనసాగుతున్న పరిస్థితుల్లో, 140 కోట్ల భారత్ నేడు అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థగా వర్ధిల్లుతుందంటే అది అంబేద్కర్ ప్రసాదించిన రాజ్యాంగమే. స్త్రీ సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు. అంబేద్కర్ స్ఫూర్తితోనే చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయాలని నరేంద్రమోదీ ప్రభుత్వం నిర్ణయించింది. పార్లమెంట్ లో ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా ఈ బిల్లుకు మద్దతివ్వాలని కోరుతున్నా.

# అందరికీ ఆదర్శ ప్రాయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉమ్మడి కడప జిల్లా డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి



బద్వేల్ నియోజకవర్గం బద్వేలు టౌన్ నెల్లూరు రోడ్ లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గజయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ సృష్టికర్త, సంఘ సంస్కర్త, అపర మేధావి అయిన భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారు దేశానికి దిక్సూచిని అందించిన మహానుభావుడని కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్య వంటి విలువలను సమాజానికి పరిచయం చేసి మార్గదర్శకుడిగా నిలిచారని అన్నారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి అవుతుందని ఉమ్మడి కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్,అరవ శ్రీనివాసుల రెడ్డి,పాలకొండ రాజశేఖర్ రెడ్డి,ఆర్య వైశ్య కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పరిటాల వెంకట సుబ్బయ్య, కడప జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు జహంగీర్ భాష,ఓబుల రెడ్డి రమణ రెడ్డి,బిజీవేముల రమణారెడ్డి, బీజేముల చంద్ర శేఖర్ రెడ్డి,పఠాన్ మౌలాలి,గోపి రెడ్డి,మాచుపల్లి కృష్ణారెడ్డి,బోవిళ్ళ నరసింహారెడ్డి,సిమెంట్ సుబ్బారెడ్డి,పసుపులేటి ప్రసాద్,గురు ప్రసాద్ రెడ్డి, గంగాధర్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి ,సాంబశివ రెడ్డి,నవీన్ కుమార్ రెడ్డి, బ్రహ్మదండ శ్రీనివాసులు,గంగిపోగు నరసింహులు,ఎద్దుల ప్రసాద్ మాజీ జడ్పీటీసీ,అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు చెంద్రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బోయిన్ పల్లిలో అంబేద్కర్ జయంతి పాల్గోన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

సికింద్రాబాద్.. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని బోయినపల్లి కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడిగా అంబేద్కర్ చరిత్రలో నిలిచారని దేశ ప్రజలందరికీ ఆయన ఆదర్శ ప్రాయుడని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మూలంగా బడుగు బలహీన అణగారిన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. అంబేద్కర్ వారసత్వాన్ని కొనసాగించాల్సిన ఆవశ్యకత ఉందని గుర్తు చేశారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి



ఖమ్మం మంగళవారం నాడు ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే మట్టారాగయి దయానంద్, కలెక్టర్, సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీల చైర్మన్లు, మార్కెట్ చైర్మన్లు, కౌన్సిలర్స్, అధికారులతో కలిసి కల్లూరు మండలం చెన్నూరులో సుమారు 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి మంత్రి పొంగులెటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేసారు. యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేసి స్కూల్ ను నిర్మించాలని కాంట్రాక్టర్, అధికారులకు సూచించారు.

తరువాత నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నల మంత్రి మాట్లాడెఉతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను అందిస్తుంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేద ప్రజల అభివృద్ధిలో రాజీ పడకుండా ఈ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుంది. కాగితాలు, శిలాఫలకాలకే పరిమితం కాకుండా ఏ కార్యక్రమం చేపట్టిన చిత్తశుద్ధితో పూర్తి చేసే దిశలో ప్రభుత్వం పనిచేస్తుంది. మకల్లూరును నియోజకవర్గం చేసే అంశం రాష్ట్ర ప్రభుత్వం చేతిలో ఉండేది కాదు. రీఆర్గనైజేషన్ అప్పుడు సమీకరణలను బట్టి మాత్రమే ఉంటుంది.అది పూర్తిగా కేంద్రం పరిధిలో ఉంటుంది. రోడ్డుకు సంబంధించి ఎవరు నిరుత్సాహపడొద్దు. భూమికి బదులు మరోచోట భూమి ఇవ్వడం జరుగుతుంది, ఆ బాధ్యత నాదే. రోడ్డును పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా చేసేందుకు అందరూ సహకరించాలని అన్నారుజ. .

## బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నిబంధనలను పాటిద్దాం

## –వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్,



వరంగల్ ప్రతి వాహనదారుడు తన వ్యక్తిగత బాధ్యతగా గుర్తించి బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్,సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ప్రజాపాలన?ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాల్లో భాగం రెండవ రోజైన నేడు డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని హన్మకొండ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంత ఐపిఎస్ కె. ఆర్. నాగరాజు వరంగల్ పోలీస్ కమిషనర్, ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని, రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని స్థానిక యువత చేత ప్రమాణం చేయించారు. ప్రతి ఒక్కరం ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, యువత వేగంగా వాహనాలు నడపటం తో పాటు మద్యం సేవించి వాహనం నడపటం ప్రమాదకరమని, రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులకు తమ వంతు సహకారం అందించాలని వర్ధన్నపేట శాసనసభ్యులు యువతకు సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దేశంలో ట్రాఫిక్ ప్రమాదాల సంఖ్య తీవ్రస్థాయిలో ఉందని, రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి సంఖ్య, ప్రస్తుతం జరిగిన హత్యల సంఖ్య కన్న తొమ్మిది రెట్లు అధికమని. ముఖ్యంగా ఈ రోడ్డు ప్రమాదాల్లో అధికంగా ఎంతో భవిష్యత్తు వున్న యువత మరణిస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం యువత వేగంగా, నిర్లక్ష్యంగా వాహనాలను నడపడమేనని, రోడ్డు ప్రమాదాల నియంత్రణ కై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి, " నో హెల్మెట్ నో ఎంట్రీ " నినాదంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకై చేపట్టాల్సిన చర్యలు గ్రామాల్లో గ్రామస్తులు తీర్మానాలు చేసుకోవడనీతో పాటు వరంగల్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 451గ్రామాల్లో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ క్షేమంగా తమ గమ్యస్థాలకు చేరుకోవాలని సీపీ తెలిపారు. అంతకు ముందు పోలీస్ కమిషనర్ తో పాటు, సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు, ట్రాఫిక్, హన్మకొండ ఏసీపీ లు సత్యనారాయణ, నర్సింహారావు, ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్లు సీతారెడ్డి, వెంకన్న, హన్మకొండ, సుబేదారి, కేయుసి ఇన్స్ స్పెక్టర్లు శివకుమార్, రంజిత్ కుమార్, రవికుమార్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా రక్త దానం చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లంతకుంట మండలాల్లో నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి , అంబేద్కర్ గారి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ గారు చేసిన సేవలు దేశానికి చిరస్మరణీయమని పేర్కొన్నారు.

అదేవిధంగా అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఐ క్యాంప్ మరియు బ్లడ్ క్యాంప్ లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి స్వయంగా రక్తదానం చేసారు ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వీకే కోల్ మైన్ లో

## బిఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలు



కొత్తగూడెం సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి కొత్తగూడెం ఏరియాలో గల వీకే కోల్ మైన్స్ లో రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, వికె కోల్ మైన్స్ అధికారులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచడం జరిగింది.. ఈ యొక్క కార్యక్రమంలో మేనేజర్ మురళి ,సేఫ్టీ ఆఫీసర్ అనిల్ గారు, ఎస్టీ లేజన్ ఆఫీసర్ రాందాస్ గారు,వెల్ఫేర్ ఆఫీసర్ విక్టర్, డివై ఎస్ ఈ నాజీర్,ఏఐటీయూసీ యూనియన్ నాయకులు ఎంఆర్కె ప్రసాద్, ఐఎన్ టి సి యూనియన్ నాయకులు గోపు కుమార్, విప్లవ్,టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ నాగేశ్వరరావు,ఏరియా వైస్ ప్రెసిడెంట్ చెరుపల్లి నాగరాజు, ఎస్టీ సంఘం నాయకులు భీముడు, హీరలాల్,లక్ష్మణ్, ఎస్సీ సంఘం నాయకులు కొంకటికృష్ణ, ఉద్యోగులు హరిబాబు, లక్ష్మణ్ రావు, రాంబాబు,హరిబాబు, దుర్గ సింగ్,లక్ష్మీనారాయణ, కుమార్,రామారావు, సురేష్, శ్రీను తదితరులు పాల్గొని చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగింది.

## బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### పటాన్ చెరు లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

పటాన్ చెరు, ఏప్రిల్ 14, దేశం లోని బడుగు బలహీన వర్గాలకు సమాన హక్కులు సాధించడంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి మరువ లేనిదని,



ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శ ప్రాయమని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించు కొని మంగళవారం పటాన్ చెరు పట్టణంలోని అంబేద్కర్ కాంస్య విగ్రహానికి, బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే జిఎంఆర్ పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అసమానతలు రూపుమాపి అందరికీ సమ న్యాయం అందించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. చిన్న రాష్ట్రాల ద్వారానే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్న అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని తెలిపారు. నేటి తరం యువత అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి, మాజీ కార్పొరేటర్లు సపాన దేవ్, మెట్టు కుమార్ యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, రుద్రారం శంకర్, వెంకటేష్, నర్రా బిక్షపతి, శ్రీధర్ చారి, అశోక్, అఫ్జల్, రాములు, మాదిరి పృథ్వీరాజ్, వివిధ దళిత సంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## దేశం గర్వించదగ్గ మేధావి అంబేడ్కర్

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:నిర్మల్, భారత రాజ్యాంగ రూపకర్త, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పిలుపునిచ్చారు. మంగళవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నిర్మల్ పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు పంచశీల జెండాను ఆవిష్కరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. అంబేద్కర్ ప్రపంచం గర్వించదగ్గ గొప్ప మేధావి అని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాలు వివక్షకు గురవుతున్న కాలంలో, సమసమాజ స్థాపనే లక్ష్యంగా ఆయన అహర్నిశలు శ్రమించారని గుర్తుచేశారు. చిన్నతనం నుంచే ఎన్నో కష్టాలను ఎదుర్కొని, ఉన్నత విద్యను అభ్యసించి, దేశానికి పటిష్టమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడని ప్రశంసించారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం జయంతి వేడుకల్లో భాగంగా ప్రత్యేకంగా 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కలెక్టర్ అధికారులతో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, శ్రీ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఎస్సీ సంక్షేమ శాఖాధికారి దయానంద్, సీపీఓ జీవరత్నం, డి ఈ ఓ భోజన్న, వివిధ సంఘాల నాయకులు, కుంటోళ్ళ వెంకట స్వామి,సత్యనారాయణ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాల సాధనే ప్రతి ఒక్కరి లక్ష్యం.

## వనపర్తి మున్సిపల్ చైర్మన్ మిడిదొడ్డి మాధవి.



వనపర్తి. భారతరత్న, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, భారత రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడని ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వనపర్తి మున్సిపల్ చైర్మన్ పేర్కొన్నారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మిడిదొడ్డి మాధవి వైస్ చైర్మన్ మధు గౌడ్ మరియు కౌన్సిలర్లు పాల్గొని మాట్లాడారు.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పట్టణ కౌన్సిలర్లు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే నేడు దిశా, దశ నిర్దేశమవుతుందని పేర్కొన్నారు.దళితుల అభ్యున్నతి కోసం ముందు నుంచి కాంగ్రెస్ ప్రభుత్వమే పాటుపడి ఉందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరు దీవించాలని మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ నాయకులు కోరారు.

## జిల్లా జడ్జి వీడ్కోలు సమావేశములో పాల్గొన్న మద్దిరాల.




వనపర్తి. జిల్లా జడ్జి సునీత వీడ్కోలు సమావేశం ఘనంగా జరిగింది, న్యాయవాదులు మరియు కోర్టు స్టాప్ పెద్దయెత్తున పాల్గొన్నారు. గత మూడు సంవత్సరాలుగా జిల్లా కోర్టు ను సమర్థవంతంగా అందరినీ కలుపుకొని పోయి, నిర్వహించడం గొప్ప విషయం, యిట్టి కార్యక్రమం లో న్యాయవాది మద్ది రాల విష్ణు వర్ధన్ రెడ్డి, ఇతర న్యాయవాదులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మద్దిరాల మాట్లాడుతూ, జ్యుడీషియల్ కు ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆమె జ్ఞాపకాలు వనపర్తి జిల్లా గుర్తుంచుకొంటుందని , మరియు కేసుల పరిష్కారం లో ఆమె సమర్ధత ను గుర్తు చేశారు. ఇక్కడి నుండి హనుమ కొండ కు బదిలీ పై ఆ వెళ్ళడం బాధాకరమైన , ఉద్యోగ బదిలీ తప్పదు, ఆమె ముందు ముందు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశిస్తున్నాము, యిట్టి కార్యక్రమం లో న్యాయవాదు లు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## యాదగిరిగుట్ట లో ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

### నివాళులర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య




**యాదాద్రి భువనగిరిప్రజాబలం ప్రతినిధి** యాదగిరిగుట్ట ఏప్రిల్: 14 యాదగిరిగుట్ట పట్టణంలోని బాబా సాహెబ్ అంబేద్కర్ 135వజయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య అంబేద్కర్ విగ్రహానికి పులామాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. తర్వాత రోడ్డు భద్రత లో భాగంగా అవగహన కల్పించడం కోసం పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూబాబా సాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగ రూపకర్తగ సామాజిక న్యాయానికి మార్గదర్శిగా, అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు డాక్టర్ అంబేద్కర్ చిన్ననాటి నుంచి ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ, విద్యను ఆయుధంగా తీసుకుని ప్రపంచ స్థాయి విద్యను అభ్యసించి భారతదేశానికి గొప్ప దిశానిర్దేశం చేశారు. ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించేలా రాజ్యాంగాన్ని రూపొందించడం ఆయన గొప్ప కృషిసమాజంలో ఉన్న అసమానతలను తొలగించేందుకు కులవ్యవస్థకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం ఎన్నటికీ మరువలేనిది. "విద్య పొందండి,సంఘటితమవండి పోరాడండి" అనే ఆయన సందేశం నేటి యువతకు మార్గదర్శకం.ప్రభుత్వం కూడా అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పేదలు, దళితులు, బీసీల అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది. ప్రతి వర్గం అభివృద్ధి చెందేలా కృషి కొనసాగుతోంది.యువత అంబేద్కర్ యొక్క ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని చదువులో ముందుండి, సమాజానికి ఉపయోగపడేలా ఎదగాలి. సమానత్వం, సోదరభావం న్యాయం అనే విలువలను మన జీవితంలో ఆచరించాలి.చివరగా మనమందరం కలిసి అంబేద్కర్ ఆశయాలను పాటిస్తూ సమానత్వ సమాజాన్ని నిర్మించేందుకు కట్టుబడి ఉండాలి.

## పట్లూర్ లో అంబేద్కర్ 135వ జయంతి సంబరాలు



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం పట్లూర్ గ్రామంలో బాబా సాహెబ్ అంబేద్కర్135వ జన్మదిన నీ అంగ రంగ వైభవంగా సంబరాలు జరిపించినట్టు అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ పృధ్వీరాజ్ తెలిపారు, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం గురించి రాజ్యాంగం రాయడం వలన మనము ఈనాడు సమ సమాజంలో మనిషి హక్కుల గురించి పదవుల గురించి రిజర్వేషన్ల గురించి భారతదేశ ప్రజల క్షేమం కోసం మంచి సుపరిపాలన విధానాన్ని రాజ్యాంగంలో పొందుపరిచిన గొప్ప మహనీయుడు జ్ఞానవంతుడు ప్రపంచ జ్ఞాని భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదిన పురస్కరించుకొని పట్లూర్ గ్రామ సర్పంచ్ పరుశురాం చాలా చక్కగా అంబేద్కర్ గురించి అమూల్యమైన శ్రేష్టమైన చక్కటి మాటలు సభాముఖంగా వివరించారు బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక కులానికి ఒక మతానికి పరిమితం కాదు భారతదేశ బడుగు బలహీన వర్గాల గొంతు బాబాసాహెబ్ అంబేద్కర్ మంచి జ్ఞానవంతుడు ప్రపంచ జ్ఞాని అనేక దేశాల్లో కూడాజ్ఞానవంతుడు జ్ఞానవంతుడు అని పేరు గల్ల పెద్ద జ్ఞానవంతుడు మన బాబాసాహెబ్ అంబేద్కర్ అని తెలిపారు బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదిన సంబరాల్లో అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ పృథ్వీరాజ్, మర్పల్లిమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ యాదవ్, గ్రామ సర్పంచ్ పరుశురాం, ఉపసర్పంచ్ అఖిల్, మాజీఎంపిటిసి సురేష్, మాజీ ఎంపిటిసి నపారి రాజు, మాజీ అంజయ్య,పెద్దలు పాండు ,నరసింహులు, ఉపాధ్యాయులు లాలయ్య,నందు ప్రకాష్, వికాస్, బాలేష్, సంతోష్, జి అశోక్, గ్రామ సెక్రెటరీ గోపాల్, యువకులు పెద్దలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున అంబేద్కర్ జయంతి సంబరాలు పాల్గొన్నట్టు తెలిపారు



## అంబేద్కర్ ఆశయాలతో సమసమాజ నిర్మాణం

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఘన నివాళి

### మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

**మేడ్చల్ -- మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఏప్రిల్ 14:**దళితులు గిరిజనులు వెనుకబడిన కులాల వారికి హక్కులు కల్పించి సార్వభౌమాధికారాన్ని దక్కించేందుకు అనుగుణంగా రాజ్యాంగాన్ని రూపొందించిన శిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి కొనియాడారు. మంగళవారం ఉప్పల్ లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్థాయిలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్





బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ అతిథిగా విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా నివాళులు అర్పించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లైబ్రరీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహులు యాదవ్, రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ జైపాల్ రెడ్డి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాలను పెట్టుకోవడం కాదని ఆయన ఇచ్చిన రాజ్యాంగంలోని అంశాలను పాటిస్తూ వారి అడుగుజాడలలో నడవాలని అన్నారు. ఈరోజు యావత్ భారతదేశం ఆయన దేశానికి అందించిన సేవలను స్మరించుకుంటుందన్నారు.

అంబేద్కర్ అందించిన రాజ్యాంగం లోని రిజర్వేషన్ల ద్వారా సమాజంలో సమానత్వం కల్పించారన్నారు. కుల మత నిర్మూలన గావించి సమ సమాజాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగంలోని రిజర్వేషన్ల వలన ఈరోజు బడుగు బలహీన వర్గాల వారు కూడా రాజకీయ వ్యాపార ఆర్థిక రంగాలలో ఉన్నత స్థానాలలో ఉన్నారన్నారు. సమసమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ను ఆదర్శంగా తీసుకొని ఆయన అందించిన రాజ్యాంగంలోని అంశాలను అమలయేలా చూడాలని అన్నారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు వెనుకబడిన వారికి అందించే పథకాలపై ప్రజలలో ప్రాచుర్యం కల్పించి వారికి లబ్ధి చేకూరేలా సంఘాల నాయకులు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ ఎస్ కళాకారులు ఆలపించిన అంబేద్కర్ పాటలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. అనంతరం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహక చెక్కులను అదనపు కలెక్టర్ అందించారు. దళితుల అభ్యున్నతికి కృషి చేసిన వారికి దళిత రత్న అవార్డులు అందజేశారు.

ఈ కార్యక్రమంలోకీసర ఆర్డిఓరాజేష్ కుమార్, ఎసిపి వెంకట్ రెడ్డి, ఉప్పల్ ఎంఆర్ఓ పూల్ సింగ్, డిఆర్డిఓ సాంబశివరావు, ఎల్డిఎం శివ ప్రసాద్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి పద్మజా, కుల సంఘాల నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల విద్యుత్ శాఖ ఎస్ఈగా టి. వేణుమాధవ్ బాధ్యతల స్వీకారం



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ 14 (ప్రజాబలం ప్రతినిధి )** రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఈ)గా టి. వేణుమాధవ్ బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఈ పదవిలో కొనసాగుతున్న బి. బిక్షపతి ములుగు జిల్లా ఎస్ఈగా బదిలీ కావడంతో, వారి స్థానంలో వేణుమాధవ్ ని నియమించారు. ప్రస్తుతం కార్పొరేట్ కార్యాలయంలో జనరల్ మేనేజర్గా విధులు నిర్వహిస్తూ ఉండగా, సిరిసిల్లకు బదిలీపై వచ్చారు. గతంలో జనగామ జిల్లాల్లో సూపరింటెండింగ్ ఇంజనీర్గా సేవలందించారు.

జిల్లాలో నాణ్యమైన విద్యుత్ సరఫరా, వినియోగదారులకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా వేణుమాధవ్ తెలిపారు. వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ, విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తానన్నారు.

## ఈ నెల 14 నుంచి అగ్నిమాపక వారోత్సవాలు

. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

. అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ -14(ప్రజాబలం ప్రతినిధి)**ఈ నెల 14 వ తేదీ నుంచి అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్లను ఐడీఓసీలో జిల్లా కలెక్టర్, అగ్నిమాపక శాఖ అధికారులతో కలిసి మంగళవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ... అగ్నిమాపక దళ సిబ్బంది స్మారకార్థం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 వ తేదీ నుంచి 20వ తేదీ వరకు దేశవ్యాప్తంగా అగ్నిమాపక దళ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ వారం రోజుల పాటు జిల్లాలోని అన్ని స్కూల్స్, హాస్పిటల్స్, అపార్ట్మెంట్స్, గ్యాస్ గోడౌన్స్, పెట్రోల్ బంక్స్, సినిమా హాళ్లు, పరిశ్రమలకు వెళ్లి అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ, అగ్ని ప్రమాదాలు తగ్గించడం ప్రధాన ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. అగ్నిమాపక పరికరాల వినియోగం, మంటలు ఆర్పడం, భవనాల నుంచి ఎలా బయటికి రావడం, పొగ నిండిన గదుల్లో నుంచి బయట పడడంపై తదితర అంశాలపై అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఓ నరేందర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ 135వ జన్మదిన సంబరాల్లో పాల్గొన్న

## బిజెపి మండల అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం బాబాసాహెబ్ అంబేద్కర్ భారతరత్న ప్రపంచ జ్ఞాని 135వ జన్మదిన సంబరాల్లో పాల్గొన్నట్టు మర్పల్లి మండలబిజెపి అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి తెలిపారు ఈరోజు భారతదేశంలోనే అతిపెద్ద పండుగ బాబా సాహెబ్ అంబేద్కర్ జన్మదిన పండుగ అని తెలిపారు బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదిన సంబరాల కార్యక్రమంలో మండల దీంతో కలిసి అంబేద్కర్ కి ఘనంగా పూలమాల సమర్పించినట్టు మర్పల్లి మండల అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి తెలిపారు

## కవిత్వం సమాజ ప్రయోజనకారి కావాలి,రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య



హైద్రాబాద్ ఏప్రిల్ 14 కవిత్వం సమాజ ప్రయోజనకారి కావాలని రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య అన్నారు.హైదరాబాద్ లోని విద్యానగర్ జాతీయ బి.సి.భవన్లో డా. పొందాల మహేశ్వర్ రచించిన మానవ సంతుష్టులు అనే పుస్తకాన్ని తెలంగాణరచయితలసంఘంఅధ్యక్షులు డా. నాళేశ్వరం ఆవిష్కరణ చేశారు.కార్యక్రమం తెలంగాణ కవుల సంఘ ఆధ్వర్యంలో సుతారపు వెంకట నారాయణ అధ్యక్షత వహించగా ఆ సంఘ బాధ్యులు డా. ఎం. నాగేశ్వర్ రావు అనుముల ప్రభాకరాచారి మధు పున్న విజయలక్ష్మి దొడ్ల విజయ బ్రహ్మాచారి వివిధ జిల్లాల కవులు కవయిత్రులు రామకృష్ణ చంద్రమౌళి రఘుశ్రీ బొడ్డోజు మల్లికార్జునాచారి శోభాదేశాపాండే కోదాటి అరుణ డా. విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రిపోర్టర్ ఆళ్ళ శేషరెడ్డి సోదరులను పరామర్శించిన డబ్ల్యూజేఐ ప్రతినిధులు



**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజాబలం)** ఖమ్మం ఈనాడు రిపోర్టర్ ఆళ్ళ శేషరెడ్డి అతని సోదరుడు కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ అంజి రెడ్డిని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియ (డబ్ల్యూజేఐ) ఖమ్మం జిల్లా ప్రతినిధులు మంగళవారం పరామర్శించారు శేషరెడ్డి తండ్రి గారైన ఆళ్ళ వెంకట రెడ్డి నిన్న అనారోగ్యంతో మరణించారు విషయం తెలుసుకున్న యూనియన్ ఖమ్మం జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, కోకన్వీనర్ అమరనేని రామకృష్ణ, ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు ఏనిగండ్ల శ్రీనివాస రావు తదితరులు అగ్రహారంలోని వారి ఇంటికి వెళ్ళి శేషరెడ్డి సోదరులను పరామర్శించడంతో పాటు మరణించిన వెంకట రెడ్డి చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడ్ని వేడుకున్నారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు

# ప్రభుత్వ అధికారుల, కాంగ్రెసు నాయకుల రక్తి కట్టిన హై డ్రామా.



రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 14 ఎప్రిల్ 2026నార్సింగి మున్సిపల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్, కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో వీధి వ్యాపారులతో నిర్వహించిన సమావేశం ప్రణాళికా బద్ధంగా రూపొందించిన వీధి నాటకంలా రక్తి కట్టింది. చట్టం ఎవరికి చుట్టం కాదు అంటూనే ఒకవైపు చట్టానికి తూట్లు పొడుస్తు మున్సిపల్ అధికారులు తమ అధికారాన్ని ప్రదర్శిస్తూ, చట్టానికి విరుద్ధంగా వీధి వ్యాపారులను తొలగిస్తుంటే, మరోవైపు అదే సమస్యను కాంగ్రెసు నాయకులు పరిష్కరించి, ఉపశమనం కల్పించినట్లు నాటకాన్ని రక్తి కట్టిస్తూ ప్రజలను ప్రక్క దోవ పట్టిస్తున్నారు. తాయి బజార్ పేరిట డబ్బులు వసూలు చేయడం చట్టరీత్యా తప్పని, అందుకు గానూ 2025 ఏప్రియల్ లో ది సిటిజన్స్ కౌన్సిల్ అనే స్వచంధ సంస్థ తెలంగాణా రాష్ట్ర అత్యున్నత న్యాయ స్థానం తలుపులు తట్టి వసూళ్లను ఆపిన విషయం జగమెరిగిన సత్యం కాగా ఇక్కడ ప్రధానంగా లేవ నెత్తాల్సిన ప్రశ్నలు: సమీకృత సమగ్ర మార్కెట్ యార్డ్ ఏర్పాటు విషయంలో చర్యలు ఎందుకు తీసుకోలేదు ? చట్టం ప్రకారం ఏర్పాటు చేయాల్సిన వీధి వ్యాపారస్తుల విక్రయ ప్రాంతం (వెండింగ్ జోన్) అమలు ఎందుకు జరగడం లేదు ? వీధి వ్యాపారుల చట్టం ప్రకారం వారి హక్కులను రక్షిస్తూ వారికి కేటాయించిన ప్రాంతాల్లో గౌరవ ప్రదంగా జీవనోపాధి కొనసాగించే అవకాశాన్ని కల్పించడం ప్రభుత్వ అధికారుల బాధ్యత. అయినప్పటికీ ఈ చట్టం అమలు విషయంలో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోంది. మణికొండ ప్రాంతంలో బీ.ఆర్.ఎస్ పార్టీ ఎప్పటి కప్పుడు స్ట్రీట్ వెండర్స్ చట్టం అమలు చేయాలని, వీధి వ్యాపారులకు రక్షణ కల్పించాలని నిరంతరం డిమాండ్ చేస్తూ వస్తోంది. అయితే ఈ న్యాయ పరమైన డిమాండ్లను పరిష్కరించ డానికి బదులుగా, బీ.ఆర్.ఎస్ పార్టీకి పెరుగుతున్న ప్రజాదరణను తగ్గించేందుకు అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి ఈ నాటకాన్ని ఆడుతున్నట్టు స్పష్టంగా కనిపిస్తోంది. ఈ మొత్తం పరిణామం "నువ్వు ఏడ్చినట్టు చేయి – నేను తుడిచినట్టు చేస్తా" అన్న చందాన ఒక వైపు చర్యలు తీసుకుంటున్నట్టు, మరోవైపు సానుభూతి చూపుతున్నట్టు రాజకీయ కనికట్టు నాటకమే తప్ప అసలు సమస్యకు పరిష్కారం కానే కాదు. ప్రజలకు అవసరమైనది నాటకీయ పరిణామం కాదు – పారదర్శక పరిపాలన, బాధ్యతాయుత వైఖరి, చట్టాల నిజమైన అమలు, కావున వెంటనే సమీకృత సమగ్ర మార్కెట్ యార్డ్ ఏర్పాటు, చట్టప్రకారం వీధి వ్యాపారస్తుల విక్రయ ప్రాంతం (వెండింగ్ జోన్) అమలు చేయాలి. వీధి వ్యాపారుల హక్కులను కాపాడుతూ వారికి స్థిరమైన జీవనోపాధి కల్పించడం ప్రభుత్వ మరియు సంబంధిత అధికారుల బాధ్యత. ఇకపై వీధి నాటకాలు కాకుండా ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే చర్యలు తీసుకోవాలని బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# ఎన్పీడీసీఎల్ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజాబలం) ఖమ్మం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భముగా సూపరిండెంట్ ఇంజనీర్ ఈ శ్రీనివాస చారి వారికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడుతూ భారతరత్న, రాజ్యాంగ నిర్మాత, రాజ్యాంగంలో అందరికీ సమానాలు అవకాశాలు కలగజేసిన మార్గదర్శి ,బడుగు బలహీన వర్గాల కోసం పనిచేసి రాజ్యాంగం ద్వారా ప్రపంచంలోనే భారతదేశాన్ని మొదటి స్థానంలో నిలబెట్టిన గొప్ప మార్గదర్శి అని తెలియపరిచినారు ఈ కార్యక్రమంలో డి ఈ లు బాబురావు వెంకటేశ్వరరావు రామారావు బద్రు సివిల్ డీఈ వెంకటేశ్వర్లు నాగేశ్వరరావు దాసు సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ జి శ్రీధర్, రెవిన్యూ అధికారి కే శ్రీధర్,రామ్ దాసు, యూనియన్ నాయకులు సత్యనారాయణరెడ్డి, శేషగిరి రావు,శ్రీనివాస్, ప్రసాద్, ఇంజనీర్స్ నాయకులు ఆనంద్, కిరణ్, కిరణ్ చక్రవర్తి రామకృష్ణ శంకర్ నాగేశ్వరరావు నరేష్ కుమార్ నాగ మల్లేశ్వరరావు ఖాదర్ బాబా మధుసూదన్ రావు కోఖ్యా ఏ ఏ ఓ సీతారామ గోపాల్ ఎం ప్రసాద్ జయ ప్రకాష్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు



# జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో డా.బి.ఆర్. అంబేద్కర్ కు ఘనంగా నివాళి




హైదరాబాద్, ఏప్రిల్ 14: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని, ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలవాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ అన్నారు.

మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని, కమీషనర్ ఆర్ వి కర్ణన్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా కమిషనర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ... డా.బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, సమాజంలో అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించేందుకు చేసిన కృషి అమోఘమని కొనియాడారు. ఆయన చూపిన మార్గం అందరికీ ప్రేరణగా నిలవాలని, సమానత్వం, పారదర్శకత సేవా మనోభావం తో ముందుకు సాగాలన్నారు.



ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు కె.సత్యనారాయణ, ఎన్. రవికిరణ్, చీఫ్ వెటర్నరీ ఆఫీసర్ అబ్దుల్ వకీల్, పి.ఆర్.ఓ ఖాజా మోజినుద్దిన్, తదితరులు పాల్గొని డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలితో నివాళులు అర్పించారు. అనంతరం ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# నారాయణపురంలో ఆధ్యాత్మిక ప్రభ హనుమత్ నామస్మరణతో పులకించిన మంత్రి పొంగులేటి నివాసం



ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజాబలం) ఖమ్మం జిల్లా కల్లూరు భక్తిశ్రద్ధలుఆధ్యాత్మిక పరిమళాల మధ్య కల్లూరు మండలం నారాయణపురం గ్రామం పులకించిపోయింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్వగృహంలో హనుమాన్ చాలీసా పారాయణ ఘట్టం అత్యంత వైభవంగా ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపుతూ సాగింది. మంగళవారం నాటి పవిత్ర ఘడియల్లో ఆంజనేయ స్వామి స్తోత్ర పారాయణంతో మంత్రి నివాసం ఆధ్యాత్మిక వేదికను తలపించింది.



కుటుంబ సమేతంగా ఆధ్యాత్మిక ఆరాధన...

ఈ పవిత్ర కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆయన సతీమణి పొంగులేటి మాధురి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి మాతృమూర్తి పొంగులేటి స్వరాజ్యం సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆయన సతీమణి శ్రీలక్ష్మి రెడ్డి దంపతులు భక్తితో పారాయణం చేశారు. కుటుంబ సభ్యులందరూ ఏకమై సామూహికంగా హనుమాన్ చాలీసా పఠిస్తుంటే ఆ ప్రాంతమంతా భక్తి పారవశ్యంలో మునిగిపోయింది.

శుభం భూయాత్ – రాష్ట్ర ప్రజల సంక్షేమం కోరుతూ..కేవలం ఆధ్యాత్మిక సాధనకే కాకుండా, లోక కళ్యాణార్థం, రాష్ట్ర ప్రజలందరి క్షేమం కోరుతూ ఈ పారాయణాన్ని నిర్వహించారరామదూత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు స్వామివారి కృపకు పాత్రులయ్యారు

# అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్





అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి మాజీ డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఈరోజు 135వ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ గారి అధ్యక్షతన దళితవాడలో బ్లడ్ క్యాంప్ మరియు దళిత వాడలో భోజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి రాష్ట్ర ప్రదేశ్ కమిటీ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు కార్యక్రమంలో మీనాక్షి నటరాజన్ గారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా బడుగు బలహీన వర్గాలకు స్వేచ్ఛ, స్వాతంత్రం అందించిన గొప్ప మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని కొనియాడారు తన కలంతో భారత రాజ్యాంగాన్ని రచించి సమానత్వం ,న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను దేశ ప్రజలకు అందించిన మహానీయుడు అంబేద్కర్ గారిని తెలియజేశారు కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మల్లిపేది సుధీర్ రెడ్డి గారు కూన శ్రీశైలం గౌడ్ గారు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్ గారు కూకట్పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ గారు కార్యక్రమంలో 297 298 299 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంస్థల చైర్మన్లు అనుబంధ సంస్థల చైర్మన్లు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# మణికొండ బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు:







రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 14 ఎప్రిల్ 2026 భారత రాజ్యాంగ సృష్టికర్త భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను మణికొండ మర్రిచెట్టు వద్ద, నెక్నంపూర్ పాఠశాల వద్ద మరియు పుప్పాలగూడ ఎల్ ఐ సి కాలనీ కూడలిలో భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు ఘణముగా నిర్వహించారు.





**కామారెడ్డి ప్రజాబలం ప్రతినిధి** కామారెడ్డి జిల్లా మంగళవారంనాడు తెలంగాణ రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయానికి చేరుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర లు పూల మొక్క అందించి స్వాగతం పలికారు.
అనంతరం డీజీపీ పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

## బైసాకి అనేది సిక్కులు ఎంతో గొప్పగా జరుపుకునే పండుగ



**అమీర్పేట్ (ప్రజాబలం ప్రతినిధి నరేష్ )ఏప్రిల్ 14** బైసాకి అనేది సిక్కులు ఎంతో గొప్పగా జరుపుకునే పండుగ అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం అమీర్ పేట లోని ఐఖ రోడ్ లో గల మున్సిపల్ గ్రౌండ్ లో అమీర్ పేట గురుద్వార్ ఆధ్వర్యంలో నిర్వహించిన బైసాకి వేడుకలలో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్న అనంతరం నిర్వాహకులు వారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ
సిక్కు మతంలో ఖల్సా పంత్ స్థాపనకు గుర్తుగా, ఆనందంగా, ఉత్సాహంగా జరుపుకునే గొప్ప పండుగ అన్నారు. ప్రతి ఏటా నిర్వహించే ఈ వేడుకలకు నగరంలో ని వివిధ ప్రాంతాలకు చెందిన సిక్కు సోదర సోదరీమణులు హాజరుకావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, నామన సంతోష్ కుమార్, ప్రవీణ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, టిల్లు బాయ్, గుడిగే శ్రీనివాస్ యాదవ్, కట్టా బలరాం, సుమిత్ సింగ్, శివ తదితరులు ఉన్నారు.



## భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న మేకల మల్లి బాబు యాదవ్



**ఇల్లందు ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజాబలం)** ఇల్లందు నియోజవర్గం మన భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశంలో భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించి, భారత రాజ్యాంగ రూపకర్తగా, అనేకమంది బడుగు బలహీన వర్గాలతో పాటు ఆర్థికంగా వెనుకబడిన అగ్రకులాల వారి జీవితాలలో కూడా తలరాతలు మార్చి మన దేశం యొక్క దిశా నిర్దేశం చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మన అందరి వాడని కామేపల్లి మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పేర్కొన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద మరియు బండిపాడు గ్రామపంచాయతీ రాయగూడెంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ దేశంలో పుట్టిన ప్రతి వ్యక్తి గురించి ఆలోచన చేసిన వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని, ఆయన ఒకే వర్గం చెందిన వ్యక్తి కాదని ఈ దేశ నిర్మాణ కర్త గా సామాజిక అసమానతలు కుల వివక్షలు ఆర్థిక వెనుకబాటుతనం వంటి అన్నిటిని సమూలంగా తొలగించేందుకు అంబేద్కర్ జీవితాంతం పోరాటం చేశారని వారు పేర్కొన్నారు. ఆయన రచించిన భారత రాజ్యాంగం ఈ ప్రపంచంలోనే ఒక ఆదర్శంగా నిలిచిందని, ప్రత్యేకంగా మహిళల హక్కులు, స్త్రీలకు ఆస్తిలో పురుషులతో సమానంగా వాటా, రోజుకు 12 నుంచి ఎనిమిది గంటలకు పని దినం తగ్గించడం ఫ్యాక్టరీల చట్టం, అంటరానితనానికి వ్యతిరేకంగా చట్టపరమైన రక్షణ లాంటి చట్టాలను రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్ గా, ఈనాడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వతంత్రం ను, హక్కులు ఆ మహానుభావుడు పెట్టిన బిక్షం అని పేర్కొన్నారు కుల వ్యవస్థ కొనసాగుతు న్నంతకాలం సమానత్వం సాధ్యం కాదని, ఆయన నిరంతరం పోరాటం చేశారని, వారి ఆశయాలను మనమంతా ముందుకు తీసుకెళ్లాలని, ఆయనను ఒక వర్గానికి పరిమితం చేయకుండా జాతీయస్థాయిలో గౌరవం అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బండిపాడు గ్రామ సర్పంచ్ గుగులోతు రమాదేవి, రవి, కొమ్మి నేపల్లి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ మేకల మల్లికార్జునరావు, బండిపాడు గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ పర్మిశెట్టి సాంబయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాడిపండ్ల ప్రసాద్ వార్డు మెంబర్లు ధనియాకుల మాధవరావు, మాజీ ఉపసర్పంచ్ కొమ్మి నేని శ్రీనివాసరావు ఎస్.కె రబ్బానీ పాషా, మేకల మల్లికార్జున్, గుగులోతు మంగ చిన్నబోయిన వీరబాబు ఉబ్బని నాగార్జున, చిన్నబోయిన వీరబాబు గుగులోతు కిషన్, బొమ్మగాని ఉప్పలి, చిన్నబోయిన సత్యం లాకావత్ నెహ్రూ శీలం పుల్లయ్య మోదుగు ఆనందరావు గుండ్ల వెంకన్న, హరి, పగిడిపల్లి రాములు, జల్లి వెంకన్న, ఉబ్బని భద్రయ్య, సత్తి చిట్టిబాబు,పాటిబండ్ల రమేష్, లాకు,నీరుడు కొండల్ రావు, పల్లె వెంకట రాములు, గుండ్ల ఏసోబు, నాగపురి వంశీ, నీరుడు బిక్షం రాజేష్ బాదావత్ నాగరాజు, గుగులోతు రవి, పలిమెల వెంకయ్య, నాగండ్ల పిచ్చయ్య మరియు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు



## పంచలింగాల్ లొఅంబేద్కర్135వ జయంతి సంబరాలు




**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం పంచలింగాల గ్రామంలో అంబేద్కర్ 135వ జయంతి సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగిందని శ్రీ చైతన్య అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ పి అశోక్ తెలిపారు, బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదిన పండుగ అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా శ్రీ చైతన్య అంబేద్కర్ యూత్ వారు చక్కగా నిర్వహించడం జరిగిందని తెలిపారు, బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి అమూల్యమైన విలువైన శ్రేష్టమైన మాటలు సిఆర్పి మల్లేశం తెలిపారు, అంబేద్కర్ చేసిన కృషి ఎంత అంతా కాదు ఈనాడు సమ సమాజం సమపాలన విద్య వైద్య ఆరోగ్య పరంగా మనిషిని ప్రేమించే తత్వం ప్రజల్లో ఉండాలని ఆనాడు మహా జ్ఞానశీలి గుణవంతుడు జ్ఞానవంతుడు ప్రపంచ జ్ఞాని అయినా బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మహనీయుడు ఈరోజు ఆయన రాసిన రాజ్యాంగం ద్వారానేరిజర్వేషన్లతో ఉద్యోగాలు రాజకీయ లో రిజర్వేషన్లు చట్టాలు ఇలా ఈనాడు భారతదేశంలో మంచి సుపరిపాలన ఉందంటే కేవలం మన రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే అని మనము గుర్తుంచుకోవాలని తెలిపారు బాబా సా హెబ్ జన్మదిన సంబరాల్లో గ్రామ సర్పంచ్ బి మహేందర్, ఉప సర్పంచ్ ముత్యాల ఆంజనేయులు గౌడ్, శ్రీ చైతన్య అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ పి అశోక్, మచ్చేందర్, శంకర్ రెడ్డి,సి ఆర్ పి మల్లేశం, బి మనోహర్,ఎం దేవరాజ్, పి విజయ్, బి శేఖర్,జి లక్ష్మణ్, ఎం రాజు,సుగుణాకర్, సుభాన్, భాగయ్య, శ్రీకాంత్, నరేష్, శివయ్య, అనంతయ్య, వై నరేష్, కార్యక్రమంలో యువకులు, పెద్దలు యూత్ సభ్యులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసినందుకు గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా అంబేద్కర్ జయంతి సందర్భంగా శ్రీ చైతన్య అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ పి అశోక్ ధన్యవాదాలు తెలిపారు

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ



**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజాబలం)**ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు ఆదేశానుసారం స్థానిక 46వ డివిజన్ పరిధిలోని జూబ్లీ పుర, సారధి నగర్ లలో కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులైన దేవర మంజుల, దయ్యాల కనకదుర్గ, తద్దె లక్ష్మి, ఓరుగంటి భారతమ్మ, పుట్టా కలమ్మ, నారి దీప మరియు కాశిరాజు శ్రీదేవి లకు రూ. ఒక్క లక్ష 116 రూపాయల విలువ గల 7(ఏడు) కళ్యాణ లక్ష్మి చెక్కులను కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ వారి ఇంటికి వెళ్లి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆడపిల్లల పెళ్లి సందర్భంలో వారి తల్లిదండ్రులకు ఆర్థిక సహాయార్థం కళ్యాణ లక్ష్మి చెక్కులను మంజూరు చేయించడం జరిగిందని పేద ప్రజలకు సాయం అందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఖమ్మం నియోజకవర్గం లో ప్రజా సంక్షేమానికి తుమ్మల నాగేశ్వర రావు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వారు తెలిపారు. యువ నాయకులు తుమ్మల యుగంధర్ నాయకత్వంలో ఎన్నో రోజులుగా పెండింగ్ లో ఉన్న సమస్యలు ఒక్కొకటిగా పరిష్కారం చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ ప్రజారంజకమైన పాలన అందిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలనాధికారి షేక్ హైమద్, డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నగర ఓబిసి అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, నగర కార్యదర్శి దేవర వెంకన్న, నాయకులు తొగరు భాస్కర్, సింగం అంజయ్య, దయ్యాల నాగేశ్వరరావు, బాల్దే నాగేశ్వరరావు, కన్నం రమేష్, కాటం కొమరయ్య, ఎమ్మే రామకృష్ణ, తుపాకుల మధు, సెల్వం జ్ఞానేశ్వర్, మంగ యాదయ్య , వట్టికూటి ఉమా ప్రసాద్, అరూరి నరేష్, మలగ శ్రీకాంత్, కర్రె వినోద్, గొట్టిపర్తి నాగేశ్వరరావు, బండ్రు అయిలయ్య, చీర వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు



## రాజకీయ ప్రత్యర్థులు... వ్యాపారంలో మిత్రులు

విశాఖపట్టణం, ఏప్రిల్ 14, ధికార టిడిపిలో మిలాఖత్ రాజకీయాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. కొంతమంది టీడీపీ ఎమ్మెల్యేలు వైసీపీకి చెందిన మాజీ నాయకులతో చేతులు కలిపి పలు వ్యాపారాలు చేస్తున్నట్టు పార్టీ అధిష్టానానికి ఫిర్యాదులు అందాయి. ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క రకంగా కొంతమంది నాయకులు వ్యవహరిస్తున్న తీరుపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇట్లాంటి రాజకీయాలను సహించేది లేదని కూడా ఆయన తేల్చి చెప్పారు. అంతేకాదు ప్రస్తుతం తెరమీదకు వచ్చిన అనేక అంశాలను ఆయన ప్రస్తావిస్తూ భవిష్యత్తులో ఇట్లాంటి రాజకీయాలు చేసే వారిని పక్కన పెడతానని కూడా హెచ్చరించారు.ఈ పరిణామం టిడిపిలో తీవ్ర చర్చనీయాంసంగా మారింది. అలాగని చంద్రబాబు చెప్తున్నట్టుగా ఇప్పటికి ఇప్పుడు వైసీపీ నాయకులను వదిలేసే పరిస్థితి కనిపించడం లేదు. ఉదాహరణకు ఉమ్మడి కృష్ణా జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో వైసిపి మాజీ ఎమ్మెల్యేలతో కలిసి మద్యం వ్యాపారం చేస్తున్న ఇద్దరు ఎమ్మెల్యేలు ప్రభుత్వానికి తెలియకుండా చక్రం తిప్పుతున్నారని వార్తలు వచ్చాయి. ఇక ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని రైస్ మిల్లింగ్ వ్యాపారంలో కూడా వైసీపీకి చెందిన మాజీ మంత్రులు నేతలతో నాయకులు మిలాఖత్ అయ్యారని ప్రభుత్వానికి సమాచారం చేరిందిఅలాగే ఉమ్మడి అనంతపురం జిల్లాలో కూడా వైసీపీ మాజీ మంత్రితో కలిసి కొందరు టిడిపి ఎమ్మెల్యేలు వ్యాపారం చేస్తున్నారని సమాచారం. ఇక ఉత్తరాంధ్రలోనూ ఇటువంటి రాజకీయాలకు కొదవ లేకుండా పోయింది. మొత్తంగా చూస్తే రాష్ట్రవ్యాప్తంగా చంద్రబాబు చెబుతున్న దానికి భిన్నంగా కొందరు నాయకులు అడుగులు వేస్తున్నారు. అయితే ఇలాంటి సందర్భంలో వివాదాలు వచ్చినప్పుడు మాత్రమే నాయకుల పేర్లు బయటకు వస్తున్నాయి. మిగిలిన చోట్ల సర్దుకుపోయే పరిస్థితి కనిపిస్తోంది.ఇటీవల విశాఖపట్నంలో ఓ కీలక కంపెనీకి భూములు సేకరించే అంశం వివాదానికి దారి తీసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వైసిపి నేత సహాయం తీసుకుని రైతులను ఒప్పించిన వ్యవహారం ఆలస్యంగా వెలుగు చూసింది.



**అంబర్ పేట ప్రజాబలం ప్రతినిధి:** అంబర్ పేట శ్రీరమణ చౌరస్తాలో మంగళవారంనాడు బిఆర్ అంబేద్కర్ గారి 135 వ జయంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులర్పించిన ఏ సుదర్శన్ శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి Addl DCP S నర్సయ్య అంబర్ పేట సి ఐ కిరణ్ కుమార్ శివసేన గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## స్టేట్ ర్యాంక్ సాధించిన గన్యాగుల విద్యార్థిని కొమ్మిడి స్ఫూర్తి



**నాగర్ కర్నూల్ ప్రజాబలం ప్రతినిధి:** నాగర్ కర్నూల్ మండలం గన్యాగుల గ్రామానికి చెందిన కొమ్మిడి సరిత శేఖర్ రెడ్డి ల కుమార్తె కొమ్మిడి స్ఫూర్తి ఇంటర్ ఎంపీసీ విభాగంలో 468/470 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంక్‌ను కైవసం చేసుకుంది. ఈ విజయంతో గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది. స్ఫూర్తి సాధించిన ఈ ప్రతిభపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెను అభినందించారు. కష్టపడి చదివితే ఎలాంటి లక్ష్యమైనా సాధించవచ్చని స్ఫూర్తి నిరూపించిందని వారు ప్రశంసించారు. కుటుంబ సభ్యులు, గురువులు కూడా ఆమె విజయంపై ఆనందం వ్యక్తం చేశారు.





**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి 135 వ జయంతి ఉత్సవాలు శ్రీ బురాని శివ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ యువజన సంగం అధ్వర్యం లో పూల్ భాగ్ బషీర్‌బాగ్ లో ఘనంగ నిర్వాహించారు ఈ కార్యక్రమం లో శ్రీమతి మమతా గుప్తా సంతోష్ గుప్తా డిసిసి కార్యదర్శి ముంద్రాయి శ్రీనివాస్ మాజి సంయుక్త కార్యదర్శి కప్రవేణి నగేష్ జాంబాగ్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు దాసరి రాజ్ కుమార్ మరియు పూల్ బాగ్ బస్తీ నాయకులు పాల్గొన్నారు



**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:** గాంధీభవన్‌లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి 135 వ జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాళవేసి నివాళుర్పించిన ఎఐసీసీ ఓబీసీ కోఆర్డినేటర్ నిర్మల్ కూమార్ యాదవ్ ,కైలాస్ కూమార్ ,రవీందర్ , సత్యనారాయణ, సాంబశివరావ్, దిలావర్ తదితరులు

## మై భారత్ ఖమ్మం ఆధ్వర్యంలో టి జి డబ్ల్యూ ఆర్ డి సి కొత్తగూడెం కళాశాల నందు ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు













**ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజాబలం)** మై భారత్ ఖమ్మం ఆధ్వర్యంలో జిల్లా యువ అధికారి రాంబాబు ఆదేశాల మేరకు అకౌంట్స్ అండ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కమరతపు భానుచందర్ సహకారంతో శ్రీ సాయి గణేష యూత్ క్లబ్ ప్రెసిడెంట్ కదారి ఉష అంబేద్కర్ జయంతిని భద్రాచలం జిల్లా నందుగల టి జి డబ్ల్యూ ఆర్ డి సి కళాశాలలో ఘనంగా నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్వంచ ఎస్సై జీవన్ కుమార్ విచ్చేసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి యువతకు అంబేద్కర్ గురించి అవగాహనను కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్అనురాధ కూడా యువతకు అంబేద్కర్ యొక్క గొప్పతనం గురించి అవగాహనను కల్పించారు ఆ తర్వాత అంబేద్కర్ యొక్క అంబేద్కర్ యొక్క స్టాచు ను శుభ్రం చేయడము మరియు పూలమాల వేయడం అదే విధంగా రాలిని నిర్వహించడం వ్యాసరచన పోటీ నిర్వహించి అందులో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మరియు మొదటి ద్వితీయ బహుమతులను అందజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమమును చేయుటకు సహకరించి నందుకుగాను కళాశాల వారికి మై భారత్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు

## ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు..

**60మంది సానిటరీ సిబ్బందికి చీరల పంపిణీ**

**డా.బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి**



**నాగర్ కర్నూల్ ప్రజాబలం ప్రతినిధి:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో భారత రాజ్యాంగ శిల్పి డా.బి.ఆర్.అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ టి.ఉషారాణి,ఆర్థోపెడిక్ విబాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ వి. శేఖర్, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ గారు భారత రాజ్యాంగాన్ని రూపుదిద్దిన మహనీయుడని, సమానత్వం మరియు సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ ఉషారాణి మాట్లాడుతూ ఆస్పత్రిలోని ప్రతి సిబ్బంది కుటుంబంల వ్యవహరించి వైద్య సేవలు జిల్లా ప్రజలకు ఉన్నత స్థితికి తీసుకువెళ్లాలని కోరారు. ఆర్థోపెడిక్ విబాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ వి.శేఖర్ స్వంత ఖర్చులతో లక్ష రూపాయల విలువగల చీరలను 60మంది శానిటరీ మహిళలకుచీరలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ సూర్యనారాయణ, ప్రొఫెసర్ డాక్టర్ సుప్రియ, మునిసిపల్ చైర్మన్ తీగల సునేంద్ర గారు,వైస్ చైర్మన్ బాదం రమేష్ వైద్యులు డాక్టర్ ప్రశాంత్ ,డాక్టర్ రోహిత్, ఏ.డి.వసంత్ కుమార్, అరే ఆలయ పర్యవేక్షకులు గాలిబ్, నర్సింగ్ సూపర్డెంట్,హెడ్ నర్సులు,నర్సింగ్ అధికారులు,స్థానిక కౌన్సిలర్లు మరియు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





**సనత్ నగర్ ప్రజాబలం ప్రతినిధి:** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు సనత్ నగర్ భారతీయ జనతా పార్టీ నాయకులు ఆధ్వర్యంలో జీవి సుమన్ వై శ్రీనివాసరావు దళితరత్న అవార్డు గ్రహీత పొలిమేర సంతోష్ కుమార్ అంబేద్కర్ గారి పూలమాలతో సత్కరించడం జరిగింది మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు ఆకూరి శ్రీనివాసరావు నర్సింగరావు నరేష్ ఉమా ఐలయ్య క్రాంతి కుమార్ లక్ష్మీనారాయణ ప్రవీణ్ గౌడ్ రాజకుమారి అశ్విని శివ ప్రసాద్ ఇతరులు పాల్గొన్నారు

## సింగపూర్ ట్రైనింగ్ మంత్రులు

విజయవాడ, ఏప్రిల్ 14, ఈ నెల 21 నుంచి 27 వరకు తొమ్మిదిమంది మంత్రులు సింగపూర్‌లో పర్యటిస్తారు. తొమ్మిదిమంది మంత్రుల్లో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ, వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, హోంమంత్రి వంగలపూడి అనిత, ఆర్ అండ్ బీశాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు ఉన్నారు. ఈ తొమ్మిది మంత్రులతో పాటుగా ఆంధ్రప్రదేశ్ ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ నుంచి సీనియర్ అధికారులు కూడా సింగపూర్ వెళ్లబోతున్నారు.రాష్ట్ర ఆర్థిక వృద్ధి, సుపరిపాలన, ప్రజలకు మెరుగైన సేవలతో పాటుగా ఇతర అంశాలపై నైపుణ్యాలు పెంచుకునేందుకు శిక్షణ కోసం మంత్రులు సింగపూర్ వెళ్లబోతున్నారు. ఈ పర్యటనలో మంత్రులకు ప్రతిరోజూ ఒక ప్రత్యేక అంశంపై శిక్షణ ఉంటుంది. ఈ తొమ్మిదిమంది మంత్రులు సింగపూర్‌లో శిక్షణ పూర్తి చేసుకుని వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రజాప్రతినిధులు, అధికారులకు శిక్షణ ఇచ్చే లీడ్ ట్రైనర్లుగా వ్యవహరిస్తారని తెలుస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన స్వర్ణాంధ్ర 2047 విజన్ అమలులో భాగంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.మొదటిరోజు మంత్రులకు నేషనల్ ఫస్ట్ అంశంపై శిక్షణ ఉంటుంది.. ఈ అంశంపై నిపుణులు వివరిస్తారు. రెండో రోజు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ విభాగాలతో సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు దగ్గరయ్యే అంశంపై ట్రైనింగ్ ఉంటుంది. మూడో రోజు అత్యవసర పరిస్థితులు ఎదురైతే.. ఆ సంక్షోభాలను ఎలా ఎదుర్కోవాలో శిక్షణ ఉంటుంది. నాలుగో రోజు డిజిటల్ గవర్నమెంట్, సాంకేతిక పరిజ్ఞానం అమలుపై ట్రైనింగ్ ఇస్తారు. ఐదో రోజు ఆర్థిక వృద్ధిపై శిక్షణ ఉంటుంది..

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com